# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## శివయ్యకు ధారాపాత్ర



శ్రీకాళహస్తి, మే 4 ప్రభాతవార్త

డొల్లుకత్తెర సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరమశివునికి ధారాపాత్ర ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది డొల్లుకత్తెర సందర్భంగా శివాలయాల్లో ధారాపాత్ర ఏర్పాటుచేశారు. ఈనేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయంగా వెలసిన చక్రేశ్వరస్వామి ఆలయంలోను, అర్ధనారీశ్వరాలయంలో వెలసిన స్వామివారికి, మార్కెట్‌కమిటీ కాంప్లెక్స్ వద్ద ఉన్న సంపతీశ్వరస్వామివారికి దారాపాత్రను ఏర్పాటు చేశారు. మండుతున్న ఎండలకు పరమశివునికి కాస్తా ఉపశమనం

## కొండపై ఎండల్లో వాన హోయ్ !

తిరుమల,మే 4ప్రభాతవార్తప్రతినిధి:



కొద్దిరోజులుగా సూర్యుని వేడితో అల్లాడిపోతున్న భక్తులకు మూడవరోజు శనివారం మధ్యాహ్నం కురిసిన జోరువానకు కొండపై వాతావరణం చల్లబడింది. మధ్యాహ్నం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై బలమైన వర్షం కురవడంతో ఆలయం ముందు భాగం, పరిసరాలు జలమయంగా మారాయి. ఎండల్లో వానతో కాస్త ఊరటగా ఉందని భక్తులు ఉపశమనం పొందారు.

## నేను మేలు చేసి వుంటేనే

# నాకు ఓటెయ్యండి

### పలమనేరు సభలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి



బహిరంగ సభలో వాహనంపై నుండి ప్రజలకు అభివందనం చేస్తేన్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

పలమనేరు టౌన్,మే 4 ,ప్రభాతవార్త:

తాను గత ఐదేళ్ళలో ఏదైనా ప్రజలకు మేలు చేశానని అనిపిస్తేనే తమకు ఓట్లు వేయాలని ముఖ్యమంత్రి,వైకాపా అధినేత వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారంపలమనేరులో జరిగినఎన్నికలసభలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు చెప్పిన పథకాలుసూపర్6 కావని సూపర్6 అబద్దాలని విమర్శించారు. పలమనేరు నియోజకవర్గంలోశనివారంముఖ్యమంత్రి బహిరంగసభ నిర్వహించారు.మధ్యాహ్నం 1.30 గంటలకు గంగవరం మండలపరిధిలో సాయిబాబా ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌వద్ద ఆయన చేరుకున్న అనంతరం అక్కడి నుండి పలమనేరు పట్టణం వరకు వాహనంలో ప్రయాణించారు.ఈ క్రమంలో దారి పొడవునా ఆయనకు వైకాపా నాయకులు,కార్యకర్తలు,ప్రజలు నీరాజనం పలికారు.అనంతరం స్థానిక ఆర్టీసి బస్టాడ్ సమీపంలోని జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ...బాబు అధికారంలోకి వస్తేచంద్రముఖీలాప్రజలపైలకలకలకా అంటూ విరుచుకుపడడం ఖాయమన్నారు. ఇప్పటి వరకు ఆయన ప్రజలను పలుమార్లు నమ్మించి మోసం చేశారని,ఈ సారి సాధ్యం కాని పథకాలైన సూపర్ 6 పేరుతో 6 అబద్దపు హామీలతో మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు.2014లో బాబు అధికారంలోకి వస్తే ఆయన చేస్తానన్నఏఒక్కహామీ అయినఅమలు చేసారాఅని ప్రశ్నించారు.2014 ఎన్నికలలో ఆయన సంతకంతో కూడిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారని,ఆ కరపత్రా లలో ఆయన చేపడుతానన్న రైతు రుణమాఫీ జరిగిందా..పొదుపు సంఘాల రుణాలు రద్దు చేసారా...కుటుంబంలో ఆడబిడ్డ జన్మిస్తే మహాలక్ష్మి పథకం ద్వారా రూ.25వేలుఅందిస్తాఅన్నారువేశారా...ఇంటింటికిఉద్యోగం అన్నారు వచ్చిందా... ఉద్యోగం రాని వారికి రూ.2వేలు నెలనెల వచ్చిందా...అర్హులందరికి 3 సెంట్ల స్థలం వచ్చిందా...10వేల కోట్లతో చేనేత పరిశ్రమలు,ప్రతి నగరంలో హైటెక్ సిటి ఏర్పాటు కనిపిస్తుందా అని అప్పుడే ఇచ్చిన హామీలను అమలు చేయని ఆయన ఇప్పుడు ఇచ్చే హామీలు అమలు చేస్తారా అన్ని ప్రజలను ప్రశ్నించారు. వచ్చే ఎన్నికలు ఎమ్మెల్యే,ఎంపి గెలుపుకోసం కాదని ప్రతి కుటుంబ సంక్షేమం కోసమని టిడిపికి ఓటు వేస్తే సంక్షేమం దూరం కాకతప్పదని హెచ్చరించారు. ఇప్పటి వరకు తమ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీలను ప్రజలకు అందించి ఎన్నికలలో పోటీకి వచ్చామని తెలిపారు.తమ సంక్షేమాలతో రాష్ట్రంలో 175 స్థానాలకు 175 స్థానాలు ఎందుకుగెలవలేమని సంక్షేమాలు అందిన ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని ఈనెల13నజరిగేకురుక్షేత్రయుద్ధంలోతమదేవిజయంకావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలోమంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థివెంకటేగౌడ, ఎంపి అభ్యర్థిరెడ్డెప్ప, మార్కెట్‌కమిటీ చైర్మన్‌హేమంత్‌కుమార్‌రెడ్డి,నాయకులుపాల్గొన్నారు.

# నేలరాలిన మామిడి - రైతు కంట తడి...!

### గిట్టుబాటు ధరలేక రైతులకు లక్షల్లో నష్టం

తవణంపల్లె, మే 4 ప్రభాతవార్త:

మండలంలోని పలు ప్రాంతాలలో శుక్రవారం కురిసిన భారీ పెనుగాలులతో కూడిన వర్షంతో నేలరాలిన మామిడికాయలకు తగిన గిట్టుబాటు ధర లభించక పోవడంతో మామిడి రైతులు,వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు. మండలం లో పలు ప్రాంతాల్లో గురు, శుక్ర, శనివారాల్లో భారీ పెనుగాలులతో కూడిన అకాల వడగండ్ల వర్షం కురిసింది. ఈమేరకు మండలంలోని తూర్పు ప్రాంతాలలో మూడురోజులుగా భారీ పెనుగాలలతో కూడిన వర్షం కురిసింది. వర్షాల సంద ర్భంగా వీచిన పెనుగాలులతో మండలంలోని పలు ప్రాంతాల్లో రైతులు సాగు చేస్తున్న మామిడి పంటకు నష్టం వాటిల్లింది. ఈమేరకు వందల టన్నుల మామి డి కాయలు నేలరాలాయి. నేలరాలిన మామిడికాయలను రైతులు, వ్యాపారస్థులు గాజులపల్లె, తవణంపల్లె, అగరంపల్లె, బంగారుపాళ్యం, పలమనేరు తదితర ప్రాంతాలకు తరలించి విక్రయిస్తున్నారు.నేలరాలినమామిడి కాయలను మండీల లోని వ్యాపారులు అతి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. రాలిన మామిడి కాయలను ఆరు రూపాయల లోపుగా కొనుగోలు చేస్తుండడంతో రైతులకు గిట్టు బాటు ధర లభించక తీవ్రంగా నష్టపోతున్నారు. పెనుగాలులకు నేల రాలిన మామిడిని తోటల్లో ఏరి మండీలకు తరలించడానికి అయ్యే ఖర్చులు కూడా రావ డం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనితో కొంత మంది రాలిన కాయలను ఏరకుండా తోటల్లోనే వదిలేస్తున్నారు. ఇదిలా వుండగా ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఈఏడాది మండలంలోని 10 శాతంకు మించి మామిడి పంట దిగుబడి వచ్చే సూచనలు లేదని ఉద్యానశాఖ అధికారుల అంచనా. ఈనేపథ్యంలో అకాల వర్షాల సందర్భంగా వీచిన పెనుగాలులు రైతులకు తీవ్ర నష్టాన్నే మిగిల్చింది.



అగరంపల్లె వద్ద మండీలకు తరలించిన పెనుగాలులకు నేలరాలిన టన్నుల కొద్ది మామిడి కాయలు

# గాలివాన బీభత్సం

### పిడుగుపాటుకు 3 పాడిఆవులు మృతి - పేలిన రెండు ట్రాన్స్‌ఫార్మర్లు



పిడుగుపాటుతో మృతి చెందిన పాడి ఆవులు.

పెనుమూరు, మే 4 ప్రభాతవార్త:

పెనుమూరు మండలంలో పెనుమూరు సాయంత్రం గాలి వాన భీభత్సంతో పాటు పిడుగులు పడి తీవ్రనష్టంసంభవించింది. వివరాలిలా వున్నాయి. మండల ంలోని ఉగ్రాణంపల్లి నుండి అడవిపల్లి వరకు గాలి వానతో పాటు పిడుగులు పడటంతో ప్రజలు తీవ్రభయభ్రాంతులకు గురయ్యారు. ఈ క్రమంలో చిన్నమ రెడ్డికండ్రిగ గ్రామంకు చెందిన రామకృష్ణ రైతు పాడి ఆవు, ఆది ఆంధ్రవాడకు చెందిన జ్యోతిశ్వర్‌కు చెందిన రెండు పాడి ఆవులు మృతి చెందాయి. ఫలితంగా 1.80 లక్షల రూపాయలఆస్తినష్టం సంభవించింది.అలాగే ఆ గ్రామ సరిహద్దు లోని రెండు ట్రాన్స్‌ఫార్మర్లు పిడుగు పాటుకు పేలిపోయాయి. అలాగే సాతం బాకం, కలువగుంట, పులికల్లులో మామిడి తోటల్లో మామిడి కాయలు భారీగా రాలిపోయి రైతులకు నష్టం కలిగించింది.

#### వెదురుకుప్పంలో

వెదురుకుప్పం, మే 4 ప్రభాతవార్త :

పిడుగు పాటుకు పాడి ఆవు మృతి చెందినట్లు పాడి రైతు శనివారం తెలిపారు. మండలంలోని తిరుమలయ్యపల్లె సచివాలయం పరిధిలోగలకొండకిందపల్లెకు చెందిన మహిళ పాడి రైతు రేణుక పాడి ఆవు పిడుగు పాటుకు మృతి చెందినట్లు చెప్పారు. శనివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రారంభం కావడంతో ఇంటికి సమీపంలో పిడుగు పడటంతో పెద్దశబ్ధంకు ఆవు మృతి చెందిన్నట్లు పేర్కొన్నారు.తనకు జీనోపాధిగా ఉన్నఆవు ప్రమాదంతో మృత్యువాత పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## పిడుగుపాటుకు గుర్రై 16మేకలు మృతి

వి.కోట, మే 4 ప్రభాతవార్త

మండలంలోని బిసి పల్లి పంచాయతీ రామనాథపురంలో మేకలపై పిడుగు పడడంతో పదహారు మేకలు మృత్యువాత పడ్డాయి. ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా.. గ్రామానికిచెందినరైతు శంకరప్ప మేకలను మేపుకుని జీవిస్తున్నాడు. వాటికి ఆహారం కోసం నాయకనేరి అటవీ ప్రాంతంలో తీసుకెళ్లాడు. మధ్యాహ్నం భారీ ఉరుములు, పిడుగులతో కూడిన వర్షం కురిసింది. ఈ సమయంలో అటవీ ప్రాంతం వద్దగల మేకలమందపై పిడుగుపడడంతో 16 మేకలు మృతి చెందగా శ ంకరప్ప సైతం స్పృహ కోల్పోయాడు. విష యం తెలుసుకున్న గ్రామస్తులు శంకరప్పను ఆస్పత్రికి తరలించారు. సుమారు 2లక్షల మేర మేకలు చనిపోవడంతో నష్టం కలిగినట్లు బాధితులు వాపోయారు.



మృతి చెందిన మేకలు

## వెంకన్న చెంత కర్నాటక భక్తుల ఆసనాలు



దేవుడంటే వారిలో అపారమైన విశ్వాసం..భక్తి. అంతేగాక ఇష్టదైవమ్ దర్శనానంతరం ఆలయం ముందు కర్నాటక భక్తులు ఇలా యోగాసనాలు చేస్తూ తమ భక్తిని చాటుకున్నారు

ప్రభాతవార్త-తిరుమల

## ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు..!

### జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



రామచంద్రాపురం, మే 4 ప్రభాతవార్త:

ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని జిల్లా కల్టెర్ ప్రవీణ్‌కు మార్ హెచ్చరించారు. 2019 సాధారణ ఎన్నికలలో రీ పోలింగ్ జరిగిన వెంకట్రా మాపురం, కమ్మపల్లి, కొత్తకండ్రిగ పోలింగ్ కేంద్రాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. హింసాత్మక ఘటనలకు చోటు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్ని కలు జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర బలగా లను వినియోగించి ఎన్నికల సజావుగా నిర్వహించాలన్నారు. రీ పోలింగ్‌కు అవకా శం లేకుండా మైక్రోఅబ్జర్వర్లు, వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ వంటి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో మౌళిక వసతులైన మంచినీరు, ర్యాంపులు, మరుగుదొడ్లు, షెడ్లు, లైటింగ్, ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఓలు ఉషారాణి, వాణిశ్రీ, ఎస్ఐ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# రేపటిలోగా ఓటరు స్లిప్పల పంపిణీ పూర్తి

**నేడు, రేపు పోస్టల్ బ్యాలెట్ వినియోగంకు అవకాశం**

**పోస్టల్ బ్యాలెట్ల వినియోగంకు ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టర్స్ ప్రదర్శన**

**6, 7 తేదీల్లో 85 సంవత్సరాలు దాటిన వృద్ధులకు హోమ్ ఓటింగ్**

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్**

చిత్తూరు, మే 4 ప్రభాతవార్త:



ఓటర్ల స్లిప్పుల కార్యక్రమాన్ని సోమవారంలోపు పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ శనివారం 7 నియోజకవర్గ ఆర్‌ఓలతో ఆది, సోమవారాల్లో నిర్వ హించే పోస్టల్‌బ్యాలెట్,సోమ, మంగళవారాల్లో నిర్వహించే హోమ్ ఓటింగ్ పక్కా నిర్వహణకు వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్ధేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు స్లిప్పుల పంపిణీ ప్రక్రియ త్వరితంగా పూర్తి చేయ డానికి అనుగుణంగాచర్యలు తీసుకోవాల న్నారు. ఆది,సోమవారాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యంను వినియోగించుకోవడానికిఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో అన్ని ఏర్పాట్లు చేపట్టి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఓటు హక్కు కలిగి వుండి పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకొన్న వారి వివరాలను ఓటరు జాబితాలో ఆర్‌ఓలు ముందస్తుగా సరి చూసుకొని సిద్ధం చేసుకోవాలన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్‌నుఎలావినియోగించుకోవాలనే అంశంపై పోస్టర్లను ప్రదర్శించాల న్నారు. అలాగే ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్‌కి సంబంధించి నిర్వ హించే రికార్డులనుపక్కాగా నిర్వహించాలన్నారు.ఫెసిలిటేషన్ సెంటర్లలో సిబ్బంది అనుకూలతను బట్టి ఎక్కువ కౌంటర్ల నిర్వహణ చేపట్టాలన్నారు. పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొంటూ క్యూలైన్లు,శాంతిభద్రతల నిర్వహణను పక్కాగా చేపట్టా లన్నారు. అనెగ్జర్-5, అనెగ్జర్-12 నివేదికలకు ఎప్పటికప్పుడు జిల్లా సచివాల యంకు పంపాలన్నారు. ప్రతి నియోజకవర్గ పరిధిలోని ఫెసిలిటేషన్ కేంద్రాల్లో అసెంబ్లీ, పార్లమెంటునియోజకవర్గాలకు కంపార్ట్‌మెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం బ్యాలెట్ బాక్సులను భద్రంగా స్ట్రాంగ్ రూమ్‌కు చేర్చాలన్నారు. అలాగే జిల్లాలో ఈ నెల 6, 7 తేదీల్లో హోమ్ ఓటింగ్ నిర్వహిస్తున్నామన్నారు.ఈ తేదీల్లోజిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకొన్న వారి వారి ఇండ్ల వద్దనే అందు బాటులో వుండేలా వారికి తగు సూచనలు ఇవ్వాలన్నారు. 5వ తేదీ నియోజక వర్గాల ఫెసిలిటేషన్ కేంద్రాల్లో చిత్తూరు జిల్లాలో పని చేస్తూ ఈ జిల్లాలోనే ఓటరుగా ఎన్నికల పోలింగ్ విధుల్లో పాల్గొంటున్న ప్రిసైడింగ్ అధికారులు, సహాయక ప్రిసైడింగ్ అధికారులు, ఓపిఓలు, మైక్రో పరిశీలకులు, అంగన్‌వాడీలు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలన్నారు. 6వ నియోజకవర్గాల ఫెసిలిటేషన్ కేంద్రాల్లో చిత్తూరు జిల్లాలో పని చేస్తూ ఈ జిల్లాలోనే ఓటరుగా వుండి ఎన్నికల పోలింగ్ విధుల్లో పాల్గొంటున్న పోలీసులు, ఆర్టీసీ డ్రైవర్లు, అత్యవసర సేవల ఓటర్లు, మీడియా పర్సన్స్,ఎన్నికల విధుల్లో నియామకం కాబడ్డ వీడియో గ్రాఫర్లు, ఫోటోగ్రాఫర్లు, ఎన్నికల విధుల్లో వున్న ఇతర అధికారులు తమ ఓటు హక్కు కలిగి వున్న సొంత నియోజకవర్గంలో ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అలాగే ఈ జిల్లాలోనే పనిచేస్తూ పోస్టల్ బ్యాలెట్‌కి ఈ నెల 26వ తేదీలోపు దరఖాస్తు చేసుకోని వారు తమ ఓటు హక్కు కలిగిననియోజకవర్గంలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రానికి వెళ్ళి సంబంధిత ధృవపత్రాలుచూపించిపోస్టల్‌బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చునన్నారు.

# కానరాని చలువ పందిళ్ళు - కాలుతున్న కాళ్ళు

### కాణిపాకంలో కనిపించని వేసవి ఉపశమన చర్యలు



కాణిపాకం ఆలయ మాఢా వీధుల్లో నాశిరకంగా వేసిన కూల్ పెయింట్

కాణిపాకం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:

ఆలయ అధికారుల నిర్లక్ష్యం భక్తులకు శాపంగా మారుతోంది. ప్రతి రోజూ సుదూర ప్రాంతాల నుండి వచ్చి భక్తి శ్రద్దలతో కానుకల రూపంలో లక్షలాది రూపాయలు చెల్లిస్తున్న భక్తులకు కావసిన కనీస వసతులు ఏర్పాటు చేయడంలో ఆలయ అధికారులు చూపుతున్న నిర్లక్ష్య వైఖరి కారణంగా భక్తులు గతంలో ఎన్నడూ లేని విధంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దినదినాభివృద్ధి చెందుతున్న సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం ఆలయ దర్శనార్థం దేశ నలుమూలల నుండి ప్రతిరోజూ వేలాదిగా భక్తులు తరలివస్తుంటారు. ఈమేరకు ఆలయ అధికారులు భక్తులకు కావలసిన కనీస సౌకర్యాలను ముందస్తు ప్రణాళి కలతో ఏర్పాటు చేయాల్సి వుంది. గతంలో భక్తుల సౌకర్యార్థం ప్రతిఏటా వేసవి ఆరంభంలోనే ఆలయ పరిసరాల్లో చలువ పందిళ్ళు ఏర్పాటు చేస్తుంటారు. ప్రధాన ఆలయం, పరివార ఆలయాల పరిసరాల్లో ఈచలువ పందిళ్ళు ఏర్పాటు చేస్తుంటారు. ముందస్తు ప్రణాళికతో ఆలయ అధికారులు టెండర్లు నిర్వహించి మార్చి నెల ఆరంభంలోనే చలువ పందిళ్ళను ఏర్పాటు చేస్తుంటారు. ఆలయ దర్శనార్థం వచ్చే భక్తులు ఈచలువ పందిళ్ళ కింద సేదతీరుతుంటారు. దీనితో పాటు ఆలయ క్యూలైన్లలో వేచి వుండే భక్తులకు వేసవి దాహం తీర్చడానికి త్రాగునీరు, మజ్జిగ వంటి చల్లని పానీయాలను అందిస్తుంటారు. అయితే ఈఏడాది గతంలో ఎన్నడూ లేనంతగా ఎండ తీవ్రత అధికంగా వుంది. దీనితో దేవస్థానం వద్ద భక్తులకు కావలసిన వేసవి ఉపశమన చర్యలు సక్రమంగా చేయకపోవడంతో భక్తుల ఇబ్బందులు వర్ణనాతీతంగా తయారైంది. ఆలయ మాడా వీధుల్లో మొక్కుబడిగా గ్రీన్ మ్యాట్‌లతో పందిళ్ళు ఏర్పాటు చేయడం, నాశిరకంగా కూల్ పెయింట్ వేసి ఆలయ అధికారులు చేతులు దులుపుకున్నారు. గ్రీన్ మ్యాట్‌లతో ఏర్పాటు చేసిన చలువ పందిళ్ళు సైతం గురువారం మధ్యా హ్నం వర్షాల సందర్భంగా వీచిన పెనుగాలులకు ధ్వంసమైనా శనివారం సాయంత్రం వరకు కూడా పునరుద్దరణకు నోచుకోలేదు. ఈనేపథ్యంలో ఆలయ భద్రత పేరుతో ఆలయపరిసరాల్లోకి ఎటువంటి వాహనాలను అనుమతించక పోవడంతో బస్సులు, ఇతర వాహనాల ద్వారా వచ్చే భక్తులు తమ వాహనాలను పారి ్కంగ్‌లో వుంచి అక్కడి నుండి నడిచి ఆలయం వద్దకు రావాల్సి వుంది. అలాగే ప్రధాన ఆలయం చుట్టూ వున్న నాలుగు మాడా వీధుల్లో భక్తులు ఎవ్వరూ చెప్పులు ధరించి తిరగరాదని ఆలయ అధికారులు నిబంధనలు పెట్టారు. దీనితో తీవ్రమైన ఎండలకు మండుతున్నా మాడా వీధుల్లో చెప్పులు లేకుండా నడవడానికి భక్తులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా వుంది. ముఖ్యంగా మధుమేహం వ్యాధిగ్రస్థులు, వృద్దులు, చిన్నపిల్లలు, చంటి బిడ్డ తల్లులు ఎండ తీవ్రంగా వున్న సమయంలో మాడా వీధుల్లో నడవడానికి నానా అవస్థలు పడుతున్నారు. అలాగే ప్రధాన ఆలయంలో స్వామివారి దర్శనానంతరం పరివార ఆలయాలకు వెళ్ళడానికి భక్తులు మరింతగా ఇబ్బందులు పడుతున్నా ఆలయ అధికారులు భక్తుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు.తీవ్రమైన ఎండలో నడవడం వల్ల భక్తులు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలున్నాయి.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలకు అడుగులు వేయాలి -బిసి నాగరాజ్

కుప్పంరూరల్, మే 4 ప్రభాతవార్త




విద్యార్థులు ఉన్నత లక్ష్యాలకు అడుగులు వేయాలని కుప్పం బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ బిసి నాగరాజ్ పేర్కొన్నారు. కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌లో శనివారం ప్లేస్‌మెంట్ డే కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలవిద్యార్థులకు విద్యతోపాటుఉద్యోగావకాశాల కల్పనకు చర్యలు తీసుకుంటు న్నట్లు తెలిపారు. 22023-24విద్యా సం॥లో ఐటి, ఎడ్యుటెక్ రంగాల్లో కలువుకుని సుమారు యాభై పైచిలుకు ఎంఎన్‌సి సంస్థలకు 365 ఆన్ క్యాంపస్ ప్లేస్‌మెంట్లను కల్పించామన్నారు. కాలేజ్ వైస్ ఛైర్మన్ డా॥ సునీల రాజ్ మాట్లాడుతూ విద్యార్థులు న్యాయం, నిజాయితీతో సమాజానికి సేవ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా॥ సుధాకర్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్ భాస్కరన్, పిఓ డా॥ జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాలో చేరిన వైకాపా శ్రేణులు

రామకుప్పం, మే 4 ప్రభాతవార్త



మండలంలోనివీర్నాగపురం, నారాయణపురం తాండా, నల్లరాళ్లచేను, వేములపల్లి గ్రామాలకు చెందిన పలువురు వైకాపా శ్రేణులు శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. రాష్ట్ర నేతలు మున స్వామి, పత్ర నారాయణ, మండల అధ్యక్షుడు ఆనందరెడ్డిలు వీరికి పార్టీ కండువాలు కప్పి సాదర ంగా ఆహ్వానించారు. కార్యక్రమాల్లో కృష్ణనాయక్, చిన్నికృష్ణ, రామూర్తి, విశ్వనాథ్, చంద్రమోహన్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా కార్యకర్తలపై వైకాపా కార్యకర్తల దాడి

కుప్పంరూరల్, మే 4 ప్రభాతవార్త



మ ండలంలోని మోట్లచేను పంచాయతీ పైబోదగట్టు గ్రామంలో ఇంటిముందు ఉన్న చెట్టుకు తెదేపా జెండా కట్టారని తెదేపా కార్యకర్త తిమ్మరాయప్ప కుమా రుడు శేఖర్‌పై దాడి చేసి అతని తమ్ముడు కార్తీక్, మూర్తిలను వైకాపా శ్రేణులు బెదిరించినట్లు మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ తెలిపారు. వైకాపా నేతలు శివకుమార్, రాజ్‌కుమార్, రంగస్వామి, కనకరాజు, తిమ్మరాజు, మల్లేష్ తదితరులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని పేర్కొన్నారు. బాధితుడు కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేసి ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైకాపా నేతలనుంచి కార్యకర్తలకు రక్షణ కల్పించాలని ప్రేమ్‌కుమార్ డిమాండ్ చేశారు.

## చిత్తూరును స్మార్ట్‌సిటీ చేయడమే లక్ష్యం

చిత్తూరురూరల్, మే 3 ప్రభాతవార్త:




చిత్తూరును స్మార్ట్‌సిటీ చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ పేర్కొన్నారు. శనివారం ఆయన చిత్తూరు నగరంలోని చర్చివీధి, మార్కెట్ చౌక్‌లలో జిజెఎం ఫర్ చిత్తూరు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీ, టిఫిన్ల సెంటర్లకు వద్దకు వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను వివరించి చిత్తూరు నగరాన్ని అభివృద్ధి చేసుకునేందుకు తెలుగుదేశంకు పట్టం కట్టాలని కోరారు. ఈ సందర్భంగా సరదాగా టీ వేసి స్థానికులను ఆకట్టుకున్నారు.

## ప్రమాణాలతో దద్ధరిల్లిన రాజనాలబండ

చౌడేపల్లి, మే 4 ప్రభాతవార్త



సత్యప్రమాణాలకు పేరుగాంచిన రాజనాలబండ శనివారం ప్రమాణాలు చేసేవారితో కిక్కిరిసి పోయింది. రాష్ట్రం నుంచి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రసన్న ఆంజనేయస్వామి, లక్ష్మీనర సింహస్వామి ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాన్నే ప్రధానా ర్చకుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అభిషేకాలు, అలంకరణగావించారు. బండకు వచ్చిన కొందరు ప్రమాణాలు చేయగా, మరికొందరు వాయిదా వేసుకొని వెళ్ళారు. టిటిడి టెంపుల్ ఇన్‌స్పెక్టర్ భాను, స్థానికులు భక్తులు సేవలందించారు.

## లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

వెదురుకుప్పం, మే 4 ప్రభాతవార్త :

చవటగుంటలో వెలసిన లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయం శుద్ధి చేసి వివిధ అభిషేకపూజలు నిర్వహించారు. పురోహితుల వేద మంత్రాల నడుమ స్వామి వారికి పట్టు వస్త్రాలు, పూలతో అలంకరణ చేసిపూజలునిర్వహించారు. సాయంత్రం సాంస్కృ తిక కార్యక్రమాలలో భాగంగా ఆలయ భజన బృందంచే భజనలు నిర్వహించారు. కార్యక్రమంకు పేట అలివేలమ్మ అన్నా రెడ్డి కుమారుడు దేవి పరమేశ్వర్ రెడ్డి, మనముడుశివకుమార్, మనమరాలు పల్లవిలు ఉభయదాతలుగా వ్యవహరించారు. ఆలయధర్మకర్తమిట్టపల్లి సుబ్రమణ్యం రెడ్డి మంజుల దంపతులు ఉభయదాతలకు స్వామివారితీర్థప్రసాదాలు, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులుపాల్గొన్నారు.

## మైనార్టీలకు వైకాపానే అండ - ఎమ్మెల్సీ భరత్

కుప్పం, మే 4 ప్రభాతవార్త



మైనార్టీలకు దేశంలోనే అండగా నిలుస్తోంది వైఎస్సార్సీపీనేనని ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షు డు భరత్ పేర్కొన్నారు. శనివారం మంజునాథ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన నియోజకవర్గ మైనార్టీల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలు అంతా తమవెంటే ఉన్నారని సిఎం వైఎస్ జగన్మో హన్‌రెడ్డి గట్టిగా విశ్వసిసు న్నారన్నారు. మైనార్టీలకు దివంగత వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి అమలు చేసిన నాలుగుశాతం రిజర్వేషన్లను కొనసాగించడం జరుగుతుందన్నారు. కార్యక్రమాల్లో మైనార్టీ నేతలు ఖాదర్ బాషా, నియోజకవర్గ అధ్యక్షుడు బర్కతుల్లా, కో ఆప్షన్లు అత్తార్, నిసార్, సర్దార్, నాలుగు మండలాల వైకాపా మైనార్టీ నేతలు పాల్గొన్నారు.

## కుప్పం భవిష్యత్తు కాపాడేది చంద్రబాబే - ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, మే 4 ప్రభాతవార్త



కుప్పం ప్రజలు, విద్యార్థులు, రైతులు, మహిళల భవిష్యత్తు కాపాడేది తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడేనని ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్‌పేర్కొన్నారు. కుంజేగానూరులో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 ఏళ్లుగా కుప్పానికి ప్రాతినిధ్యం వహిస్తున్న చంద్రబాబునాయుడు కుప్పం ప్రజల కుటుంబసభ్యుడని పేర్కొన్నారు. సింగిల్‌రోడ్డుతో ఉన్న కుప్పం దశ, దిశలను చంద్రబాబు మార్చారన్నారు. కుప్పాన్ని ప్రయోగశాలగా మార్చి ఇక్కడ నుంచే ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలకు గతంలో శ్రీకారం చుట్టారన్నారు. ఈసందర్భంగా వైకాపా బూత్ ఇన్‌చార్జ్, వాలంటీరు తెదేపాలో చేరారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేత శాంతారాం, నేతలు బగ్గిడి వెంకటేష్, వసంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం మున్సిపాలిటీకి మిథున్‌రెడ్డి తో భారీ నష్టం

కుప్పం, మే 4 ప్రభాతవార్త



కుప్పం మున్సిపాలిటీలో రైతులు, ప్రజలకు గేటు చెల్లించే అవసరం లేకుండా ఎంపి మిథున్‌రెడ్డి 75లక్షలు ఇస్తామని చెప్పి ఒక్కపైసా కూడా కట్టలేదని తద్వారా మున్సిపాలిటీ ఆదాయానికి వైకాపా నేతలు గండికొట్టారని తెదేపా రాష్ట్ర కార్యదర్శి డా॥ బిఆర్ సురేష్‌బాబు విమర్శించారు. శనివారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సి పాలిటీ పరిధిలో వారపు, డైలీ కూరగాయలమార్కెట్, జంతువధశాల, ప్రైవేట్ బస్టాండులకు ఏటాబహిరంగ వేలంవేసేవారన్నారు. తద్వారా ఏటా మున్సి పాలిటీకి ఆదాయం పెరిగేదన్నారు. 2019-20లో 24లక్షలు, 2020-21లో 28లక్షలు, 2021-22లో 44లక్షలు, 2022-23లో 93లక్షల ఆదాయం వచ్చిందన్నారు. 2023-24సం॥గాను టెండర్ల దాఖలుకు ఎవరూ ముందుకు రాలేదని కేవలం 11.50లక్షలకుగిరిధర్‌అనే వ్యక్తికి టెండరు ఖరారు చేశారన్నారు. ఇక 75లక్షలు ఎంపి మిథున్‌రెడ్డి చెల్లిస్తామని చెప్పారని వారి సొంత పత్రికలోనే నిధులు చెల్లించినట్లుకథనాలు సైతం వచ్చాయన్నారు. అప్పుడు కూడా మున్సిపల్ ఆదాయం తగ్గినట్లేనన్నారు. ఓట్ల కోసం ఎమ్మెల్సీ భరత్, ఎంపి మిథున్‌రెడ్డి తదితరులు కుట్ర చేశారన్నారు. ఒకవేళ ఎంపి మిథున్‌రెడ్డి నిధులు కట్టి ఉంటే ఆ నిధులతో అభివృద్ధి పనులు ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు. ఇలా కుప్పం మున్సిపాలిటీకి వైకాపా నేతలు అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## చిత్తూరులో 76 మంది హోం ఓటర్లు

– చిత్తూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు

చిత్తూరు, మే 4 ప్రభాతవార్త:

పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్‌కు సంబంధించి రాజకీయ పార్టీలు పోలింగ్ ఏజెంట్లను నియమించుకోవాలని జాయింట్‌కలెక్టర్, చిత్తూరు నియోజకవర్గ ఆర్ఓ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. పివికెఎన్ డిగ్రీ కళాశాలలో శనివారం జెసి పి.శ్రీని వాసులు ఎలక్షన్ విధుల్లో పాల్గొంటున్న ప్రభుత్వ ఉద్యోగులు ఆది, సోమవారా లలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోనుండటంతో దీనిపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెసి మాట్లా డుతూ ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగుల కోసం ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించిందని, చిత్తూరు పివికెఎన్ డిగ్రీ కళాశాలలో ఆది, సోమవారాల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలు వుంటాయన్నారు. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న పిఓలు, ఎపిఓలు, ఓపిఓలు, మైక్రో పరిశీలకులు, వీడియో గ్రాఫర్లు, పోలీసు, సర్వీసు ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల కమీషనర్ ఇచ్చిన ఆదేశాల మేరకు చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 85 సంవత్సరాలపైబడి నడ వలేని బెడ్‌పై వారిని 76 మందిని గుర్తించడం జరిగిందని వీరి నుండి 6వ తేదీ ఉదయం సెక్టోరియల్ అధికారితో పాటు పోలింగ్ టీమ్, బిఎల్ఓలు, పోలీస్ సిబ్బంది వెళ్ళి ఓటు వేసుకుని రావడం జరుగుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్‌కు సంబంధించి రాజకీయ పార్టీలు ఏజెంట్లను నియమించు కోవాలన్నారు. ఆదివారం ఉదయం 8 గంటలకల్లా రాజకీయ పార్టీల పోలింగ్ ఏజెంట్లు హాజరు కావాలని, పోలింగ్ కేంద్రాలకు ఎవ్వరు మొబైల్ ఫోన్లను తీసుకురాకూడద నిస్పష్టం చేశారు. అలాగేపార్టీల ప్రచారంలో 18 సంవత్సరాలలోపు పిల్లలు పాల్గొనరాదని, అభ్యర్థులకు సంబంధిం చిన ఖర్చులను మూడు రోజులకు ఒకసారి ఆడిట్‌చేయించుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏఆర్ఓలు శ్రీనివాసరెడ్డి, విజయలక్ష్మిలు, సెక్టోరియల్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామ వాలంటీర్ల రాజీనామలు ఆమోదించారా!

– అధికారులను ప్రశ్నించిన టిడిపి నాయకులు

బంగారుపాళ్యం, మే 4 ప్రభాతవార్త:



మండల పరిధిలో విధులు నిర్వహిస్తూ ఇటీవల రాజీనామా చేసిన గ్రామ వాలంటీర్ల రాజీనామాల ఆమోదంపై శనివారం తెలుగుదేశం నాయకులు అధికారు లను నిలదీశారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు జయప్రకాష్, జనార్ధన్ గౌడు తదితరులు ఎంపిడిఓ శివశంకర్‌ను ప్రశ్నించారు. మండలంలో ఎంత మంది వాలంటీర్లు పని చేస్తున్నారు! ఎంత మంది రాజీనామాలు చేశారు! వారి రాజీనామాలను ఆమోదించారా! అంటూ నిలదీశారు. పలు గ్రామాల్లో వాలంటీర్లు వైకాపా అభ్యర్థులు గెలుపు కోసం ప్రచా రాలు చేస్తున్నారని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రాజీనామాలు ఆమో దించని పక్షంలో వాలంటీర్లు ప్రచారం చేయరాదని అధికారులను నిలదీశారు. ఈ విషయంపై ఎంపిడిఓ శివశంకర్ వివరణ ఇస్తూ వాలంటీర్ల రాజీనామా నివేదికలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు.

## దగ్గుమళ్లకు మాలమహానాడు మద్దతు

చిత్తూరురూరల్, మే 4 ప్రభాతవార్త:

తెలుగుదేశం చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావుకు దళితులు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు మాలమహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లెల వెంకట్రావు తెలిపారు. శనివారం ఆయనస్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశంఅధినేత చంద్రబాబునాయుడుతో పలుడిమాండ్లకు సంబంధించి మాలలసంఘాలుచర్చించడం, అధికారంచేపట్టినఅనంతరం సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి అంబేద్కర్ యువజన సంఘ జిల్లాఅధ్యక్షుడు వి రాజ్‌కుమార్, దళిత ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షులు కొమ్మిట ధనంజయరావు, ఆల్‌ఇండియా ఎస్సీఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరంగపల్లి మునస్వామి, జిల్లా అధ్యక్షుడు విజయభాస్కర్, మాలమహాసభ జిల్లాఅధ్యక్షుడువిజయ్‌కుమార్, ఎస్సీఎస్టీఐక్యవేదిక జిల్లా అధికార ప్రతినిధిచిట్టిబాబు, నాయకులువిజయ్‌కుమార్, ఉప్పరోజా పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలన కోసం ఎదురుచూస్తున్నారు

**కుప్పం, మే 4 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రజలు తెదేపా అధినేత చంద్రబాబునాయుడు పాలన కోసం ఎదురు చూస్తున్నారని కుప్పం తెదేపాఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర నేతలు డా॥ బిఆర్ సురేష్‌బాబు, డా॥ వెంకటేష్‌తో కలసి ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు ఐదేళ్ల కాలంలో తీవ్ర అవస్థలు పడ్డారన్నారు. వేతనాలు స క్రమంగా అ ందక, పిఆర్‌సి అమలు కాకఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు చంద్రబాబు అండగా నిలిచేందుకు భరోసా ఇచ్చారన్నారు. సమావేశంలో నేతలు రవి, వెంకటరమణబాబు, రామచంద్ర, రవి పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## అక్రమ మద్యం రవాణా చేస్తే చర్యలు తప్పవు

గూడూరు, మే 4, ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో ఎక్కడ అక్రమ మద్యం రవాణా జరగకుండా భద్రతా చర్యలు తీసుకుం టున్నామని తిరుపతి జిల్లా సెబ్ అడిషనల్ ఏఎస్పి రాజేందర్ వెల్లడించారు. గూడూరుపట్టణస మీపంలోని ఆదిశంకరా ఇంజనీరింగ్ కళాశాలలో పోలీసు, స్పెషల్ ఎంబర్స్మెంట్ బ్యూరో, పోలీసుసిబ్బందితో తిరుపతి జిల్లా సెబ్ అడిషనల్ ఏఎస్పీ రాజేందర్‌సమావేశం నిర్వ హించారు. పలుఅంశాలపై చర్చించారు. పోలీసుసెబ్, మెరైన్ సిబ్బంది సమిష్టిగా ప్లాన్ అఫ్ యాక్షన్ రూపొందించామని వెల్లడించారు. ఈ సమావేశంలో డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## 103 మంది వాలంటీర్లు రాజీనామా

వాకాడు, మే 4, ప్రభాతవార్త



మండలంలోని 103 మంది వాలంటీర్లు శని వారం రాజీనామా చేసి ఎంపిడిఓకి వినతి పత్రం అంద జేసారు. ఎంపిడిఓ వెంకటేశ్వరరావు మాట్లాడు తూ మండలం లోని వున్నా 12 సచివాలయం పరిధిలోని 240 మంది పనిచేస్తున్న వాలంటీర్లు ఆయాసచివాలయపరిధిలోని103 మందివాలంటీర్లు రాజీనామా చేశారని సంబం ధిత అధికారులకు సమాచారం తెలియపరిచినట్లు ఎంపిడిఓ వెంకటేశ్వర్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ అధికారులు తదితరులు ఉన్నారు.

## వైసిపి ప్రభుత్వంలో మాఫియా రాజ్యమేలుతోంది

టిడిపి అభ్యర్ధి కురుగొండ్ల రామకృష్ణ

బాలాయపల్లి, మే 4, ప్రభాతవార్త



వైసిపి ప్రభుత్వంలో మాఫియా రాజ్యమేలు తోందని టిడిపి అబ్యర్ధి కురుగొండ్ల రామకృష్ణ మండి వద్దారు. అము దూరు, తీర్థంపాడు, పలుగోడు ఇంకా పలు గ్రామాలలో రోడ్ షోలో టిడిపి జాతీయ కార్యదర్శి బీద రవిచంద్ర, కురుగొండ్ల రామకృష్ణ, బిజెపి నియోజకవర్గఇంచార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు తదితరులు నిర్వ హించారు. సిఎంగా చంద్రబాబు అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యం అని తెలిపారు. జగన్ ప్రభుత్వంలో ఏపి ఇసుక, మద్యం, డ్రగ్స్ మాఫియా అడ్డాగా మారిందని విమర్శించారు. కొలితోటలో వెలసియున్న శ్రీ మహావిష్ణు సమేత చెంచమ్మ తల్లి ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాము. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఏలేశ్వరం రామచంద్రనాయుడు, మాజీ ఎంపిపి వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కోటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలసి పనిచేయండి : నేదురుమల్లి

వెంకటగిరి టౌన్, మే 4, ప్రభాతవార్త



వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తెలిపారు. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి భవనంలో ఆయన వెంకటగిరి, డక్కిలి, సైదాపురం మండలం నాయ కులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. పార్టీ నాయకులకు ఆయన పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

## వైకాపా నుంచి టిడిపిలో చేరిక

వెంకటగిరి టౌన్, మే 4, ప్రభాతవార్త



చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం జరుగుతుందని టిడిపి అభ్యర్థి కురుగొండ్ల రామ కృష్ణ తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎంపిటిసి కుంటు మూరు వెంకటరమణయ్య, మార్లకుంట ఎంపిటిసి వీరా స్వామి, మాజీ సర్పంచి రామకృష్ణలు టిడిపి అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జి. నాగేశ్వర రావు, మాజీ జెడ్పిటిసి ఏలేశ్వరం రామచంద్ర నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు పప్పు చంద్రమౌళి రెడ్డి, కోటేశ్వర రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కెవికె ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఎన్నికల పరిశీలకుడిగా పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి

కోట, మే 4 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎన్నికల ప్రచార పరిశీలకులుగా కోట మండలం అల్లంపాడు గ్రామానికి చెందిన రాష్ట్ర వైసీపీకార్యదర్శి పేర్నాటిశ్యాంప్రసాద్‌రెడ్డిని నియమించారు. ఆయనను మైలవరం, విజయవాడ వెస్ట్‌నియోజకవర్గాల ఎన్నికలప్రచారపరిశీలకులుగా నియమించారు. ఆ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

## తెలుగుదేశంలో పలువురు చేరిక

సూళ్లూరుపేట, మే 4 ప్రభాతవార్త



సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీలోకి రోజు రోజుకు వలసలు పెరుగుతున్నాయి. ఇందులో భాగంగా దొరవారిసత్రం మండలానికి చెందిన మాజీ మండలాధ్యక్షుడు పిల్లి చెంగయ్య తన అనుచరులతో శనివారం తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చు కున్నారు. ఆయనకు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఘనంగా సూళ్లూరుపేట లయన్స్ క్లబ్ వార్షికోత్సవం

సూళ్లూరుపేట, మే 4 ప్రభాతవార్త

సూళ్లూరుపేటలోని లయన్స్ క్లబ్ షార్ వారి ప్రథమ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ లయన్ ఆఫీసర్, మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎ.ఉపేంద్ర ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ కేవలం క్లబ్ కార్యక్రమాలకే పరిమితం కాకుండా సమాజ సేవలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు. సూళ్లూరుపేట లయన్స్ క్లబ్ పనితీరు బాగుందని ఆయన కితాబి చ్చారు. అనంతరం పట్టణంలోని పేద గిరిజనులకు దుస్తులు పంపిణీ చేశారు. 2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదివి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు అందజేసి సత్క రించారు. ఈ కార్యక్రమంలో వై.శ్రీనివాసరావు, వై.అమృతవల్లి, వివి రవికు మార్, పి.ఆంజనేయులు, ఆర్‌వి రావు, సూళ్లూరుపేట లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆదిశేషారెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేటలో ఎన్నికల ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

సూళ్లూరుపేట, మే 4 ప్రభాతవార్త

సూళ్లూరుపేటలోని విఎస్ఎస్‌సి డిగ్రీ కళాశాలలో ఎన్నికల్లో పనిచేసే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవడంలో భాగంగా ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో 5, 6 తేదీలలో ఉదయం 9 గంటల నుంచి 6 గంటల వరకుఉద్యోగులువారి పోస్టల్ బ్యాలెట్ ఓటుహక్కును వినియోగించుకో వచ్చని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్.చంద్రముని తెలిపారు. అలాగే అత్యవసర సర్వీసుల వారు కూడా ఓటు హక్కును ఈ కేంద్రంలో ఉపయోగించుకోవాలన్నారు. 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగ ఓటర్లు వారి ఓటు హక్కును ఇంటి వద్దే వినియోగించుకోవడానికి 6, 7 తేదీల్లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు హోమ్ ఓటింగ్ టీమ్‌లు ఇంటివద్దకు వచ్చి ఓటు నమోదు చేయించుకుంటారని ఆయన చెప్పారు. ఈ విషయాన్ని గమనించి ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని రిటర్నింగ్ అధికారి విజ్ఞప్తి చేశారు.

## ఇరకం దీవిలో పోలీసులు, ప్రత్యేక బలగాల కవాతు

తడ, మే 4 ప్రభాతవార్త



చుట్టూ ఉప్పు నీళ్లతో నిండి మధ్యలో ఉన్న తడ మండలం ఇరకం దీవిలో శనివారం పోలీసులు, ప్రత్యేక బలగాలు కవాతు నిర్వహించాయి. ప్రత్యేక పడవలపై ఈ సమస్యాత్మక గ్రామానికి తరలి వెళ్లిన పోలీసు బలగాలు అక్కడ కవాతు అనంతరం స్థానికులతో మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఇరకం దీవిలోని రెండు పోలింగ్ స్టేషన్లలోనూ ఎన్నికలు ప్రశాంతంగా జరపడానికి సహకరించాలని చెప్పారు. ఈ దీవిపై మొదటి నుంచి అటు జిల్లా అధికారులు, ఇటు పోలీసు అధికారులు కూడా ఈ సారి ప్రత్యేక దృష్టి సారించారు.

## అకాల వర్షాలకు విరిగిన విద్యుత్ స్తంభాలు

పాకాల, మే 4, ప్రభాతవార్త

పాకాల మండలం మొగరాల పంచాయితీ పరిధిలోని పెద్ద హరిజనవాడలో శని వారం సాయంత్రం వచ్చిన అకాల వర్షాల దాటికి చెట్లు, 3 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. అలాగే విద్యుత్ తీగలు ఇండ్లపై పడిపోవడంతో స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీనిపైవిద్యుత్ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు. చేతికందిన మామిడి పంట పెద్ద మొత్తంలో కాయలు నేలరాలాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. దీనిపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు పరిహారం అందించాల్సిందిగా బాధితులు కోరుతున్నారు.

4 పాకాల 01. అకాల వర్షాలకు నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు

## 5, 6 తేదీల్లో కలెక్టరేట్‌లో

# ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు

చిత్తూరు, మే 4 ప్రభాతవార్త:

చిత్తూరు జిల్లాలో విధులు నిర్వహిస్తూ ఇతర జిల్లాల్లో పోస్టల్ బ్యాలెట్‌కు దర ఖాస్తు చేసుకొన్న ఉద్యోగస్తులు జిల్లా సచివాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలి టేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యంను వినియోగించుకోవచ్చునని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలిషన్మోహన్ పేర్కొన్నారు. ఆది, సోమవారాల్లో ఉద యం 9.30 గంటలనుండి సాయంత్రం 6 గంటల వరకు ఫెసిలిటేషన్ సెంటర్ల లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ సౌకర్యంను ఉద్యోగులు, ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వినియోగించుకోవచ్చునన్నారు.

**అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాల వివరాలు:**

పుంగనూరు : బసవరాజ ప్రభుత్వ ఉన్నత పాఠశాల
నగరి: జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, పుత్తూరు
జిడినెల్లూరు: ఎంపిపి పాఠశాల, జిడినెల్లూరు
చిత్తూరు: పివికెఎన్ డిగ్రీ కళాశాల, గిరింపేట
పూతలపట్టు: జడ్పీ ఉన్నత పాఠశాల, పూతలపట్టు
పలమనేరు: ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పలమనేరు.
కుప్పం: ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కుప్పం.

పోస్టల్ బ్యాలెట్ వినియోగం కోసం తీసుకు రావాల్సిన పత్రాలు

1. ఎపిక్ ఐడి(ఓటరుగుర్తింపుకార్డు), 2. ఆధార్‌కార్డు, ప్రభుత్వంతో జారీ చేయబడిన ఇతరగుర్తింపుకార్డులు, 3. ఎన్నికల విధులు కేటాయిస్తూ ఇచ్చిన ఉత్తర్వుల కాపీలు.

## వడదెబ్బకు వృద్ధురాలు మృతి

కేవీబీ పురం, మే 4 ప్రభాతవార్త:

మండలంలోని కోటమంగాపురానికి చెందిన ఎం.కన్నెమ్మ(70) పింఛన్ కోసం ఎండలో పిచ్చాటూరుకు వెళ్లితిరిగివస్తుండగామార్గమధ్యలోఎండతీవ్రతకు తట్టుకోలేక ఆమె మృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు.

## విబేధాలు వీడి పనిచేస్తాం - హేమలత

కేవీబీ పురం, మే 4 ప్రభాతవార్త:

తెలుగుదేశం అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిచేయడమే లక్ష్యంగా విబేధాలు విడిచి పార్టీ గెలుపుకోసం కలసికట్టుగా పయనిస్తామని సత్యవేడు మాజీ ఎమ్మెల్యే హేమలత తెలిపారు. బుచ్చినాయుడు కండ్రిగ మండలం వేణుగోపాలపురం, నెలవాయి, కారణమెట్ట, వెస్ట్ వరుత్తూరు ప్రాంతాల్లో మాజీ గ్రంథాలయ చైర్మన్ కన్నయ్యనాయుడు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

## రైతు సంక్షేమానికి పెద్ద పీట: ఎస్‌సివి నాయుడు



శ్రీకాళహస్తి,మే 4 ప్రభాతవార్త

సత్యవేడు నియోజకవర్గాన్ని గతంలో అభివృద్ధి పరచుకున్నాము. తెలుగుగంగ నీటితో సస్యశ్యామలం చేసుకున్నాము. రాబోవు ఎన్నికల్లో మనం పని చేసే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని శనివారం బుచ్చినాయుడు కండ్రిగలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎస్‌సివి నాయుడు అన్నారు. మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడుకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడుసత్యవేడుతో పాటు మరో మూడు నియోజకవర్గాల్లో అభ్యర్థుల గెలుపు బాధ్యతను అప్పగించారు. దాంతో ఎస్‌సివి నాయుడు తెలుగుదేశం అభ్యర్థి కోనేటి ఆదిమూలంతో కలసి మండల కేంద్రాల్లో ఆత్మీయ సమావేశాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం బుచ్చినాయుడు కండ్రిగ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌నాయుడు సారథ్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యకర్తలనుద్దేశించి ఎస్‌సివి నాయుడు మాట్లాడుతూ నేడు రాష్ట్రం అభివృద్ధికి యువత ఉపాధికి మహిళల అభ్యున్నతికి ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడును గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాబట్టి తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావటానికి మనం కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఇక్కడ గతంలో తెలుగుదేశం హయాంలో తెలుగుగంగ నీటిని మళ్లింపు పంట కాలువల నిర్మాణానికి సంబంధించి మనం లబ్దిపొందామని వివరించారు. కార్యకర్తలు ద్వితీయ శ్రేణి నాయకులు పట్టుదలగా పని చేయాలన్నారు. సమావేశంలో అభ్యర్థి కోనేటి ఆదిమూలం తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్‌టియుసిలో చేరిన ఆటో కార్మికులు

పుత్తూరు, మే 4 ప్రభాతవార్త :



తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (టిఎన్‌టియుసి) చిత్తూరు జిల్లా అధ్యక్షుడు రావిళ్ల మాధవనాయుడు ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో సుమారు వంద మంది ఆటో కార్మికులు టిఎన్‌టియుసిలో చేరారు. టిడిపి నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాశ్ వీరిని కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి మ్యానిఫెస్టోలో కార్మికులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తాము టిఎన్‌టియుసిలో చేరినట్టు ఈ సందర్భంగా కార్మికులు శ్రీనివాసులు, మణి, వెంకటేష్, జానకిరామయ్య తదితరులు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ చిత్తూరు అధికార ప్రతినిధి ఎన్.చినబాబు, పుత్తూరు పట్టణాధ్యక్షుడు గాలి జీవరత్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా రంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు



తిరుపతి హెల్త్, మే 4, ప్రభాతవార్త

2024 ఎన్నికలకు సంబంధించి వైసిపి తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఎలక్షన్ ఖర్చుకు గాను 40 లక్షల మాత్రమే ఖర్చు చేయాలని ఎలక్షన్ కమిషన్ చెప్పిన లెక్కల ప్రకారం ఉంటే దానికి విరుద్ధంగా పత్రికారంగాన్ని అడ్డు పెట్టుకుని ఇంటింటికి పబ్లిసిటీ చేసుకుంటూ అంతకుమించి ఖర్చుతో ప్రచారం తారాస్థాయిలో చేసుకుంటున్నారని వైసిపి తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి పై వెంటనే చర్యలు తీసుకోవాలని అలాగే ఆయన్ని ఎలక్షన్‌లో పోటీ నుంచి తొలగించాలని తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు వట్టికుంట శంకర్ నారాయణ(చినబాబు), వేణుగోపాల్, మనోజ్ కుమార్, సుబ్బారామయ్య, సునీల్, రమేష్ కుమార్, కేశవ నాయుడు తదితరులు భారీ స్థాయిలో విమర్శలు గుప్పించారు.

## వైసిపిని ఓడిద్దాం.. దళితుల హక్కులను కాపాడుదాం..

తిరుపతి హెల్త్, మే 4, ప్రభాతవార్త



వైసిపి ప్రభుత్వంలోని జగన్మోహన్ రెడ్డిని ఓడించి దళితుల హక్కులను కాపాడుదామని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం భాగ్య రావు పిలుపునిచ్చారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో శనివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై జరుగుతున్న అనేక రకాల దాడులు, మోసాలపై కరపత్రాలు ఆవిష్కరించే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అందులో భాగంగానే తిరుపతి ప్రెస్ క్లబ్‌లో కరపత్రాలు ఆవిష్కరించి పాత్రికేయుల సమావేశం నిర్వహించామన్నారు. దళితులను అమరావతి ప్రాంతంలోని అసైన్ రైతులను, రైతు కూలీలను జగన్మోహన్ రెడ్డి మోసం చేసినట్లు చెప్పారు. దళితులకు చెందిన 27 పథకాలు రద్దు చేసిన దళిత ద్రోహి జగన్‌కు వ్యతిరేకంగా దళితులు ఓట్లు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షురాలు సంధ్యా రాణి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తం హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవచ్చు - ఎన్నికల అధికారి

నగరి, మే 4 ప్రభాతవార్త:



సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది, అత్యవసర శాఖలో పని చేసే ఉద్యోగులు, అత్యవసర సర్వీసుల శాఖలు, వీడియోగ్రాఫర్లు, డ్రైవర్లు వారి ఓటు హక్కుని నేడు, రేపు వినియోగించుకోవచ్చునని ఎన్నికల అధికారి తెలిపారు. శనివారం ఎన్నికల అభ్యర్థులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 గంటలకుపైగా ఎన్నికల ప్రచారం నిర్వహించరాదన్నారు. ప్రచారానికి వెళ్లే సమయంలో పోలీసులకు తప్పని సరిగా సమాచారం అందించాలన్నారు. 170 నగరి నియోజకవర్గంలో ఫెసిలిటేషన్ కేంద్రం పుత్తూరు జడ్పీ ఉన్నత(బాలికలు) పాఠశాల, పుత్తూరులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు విధిగా ఏపిక్ ఐడీ(ఓటరు కార్డు) ఆధార్‌కార్డు గారి ప్రభుత్వంచే జారీ చేయబడ్డ ఇతర గుర్తింపు కార్డులు కాని, ఎన్నికల విధులకు కేటాయిస్తూ ఇచ్చిన ఉత్తర్వుల కాపీలను తీసుకెళ్లాల్సి ఉంటుందన్నారు. నగరి నియోజకవర్గంలో 1107లో బ్యాలెట్ ఓట్లు ఉన్నాయని వీటిలో 12 డీ కేటగిరిలో 64 ఓట్లు, 12 కేటగిరిలో 1043 ఓట్లు ఉన్నాయన్నారు.

## నేడు, రేపు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

తిరుపతిరూరల్, మే 4 ప్రభాతవార్త:

భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు తిరుపతి జిల్లాలో ఎన్నికల విధులు కేటాయించిన ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను ఈనెల 5,6 తేదీలలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. 166-చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గానిక, 25-చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గాలకు సంబంధించి ఓటింగ్‌ను తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం (హ్యూమానిటీ బ్లాక్-1)లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ఆది, సోమవారాలలో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు జరుగుతుందని తెలిపారు. ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఆర్సీపురంలో గాలివాన .. నేలకొరిగిన విద్యుత్ స్థంబాలు



రామచంద్రాపురం, మే 4 ప్రభాతవార్త:

ఆర్సీ పురం మండలంలోని పలు గ్రామాలలో శనివారం మధ్యాహ్నా గాలివాన బీభత్సం సృష్టించింది. ఈ గాలివానకు విద్యుత్ స్థంభాలు నేలకొరగడంతో విద్యుత్ సరఫరా ఆగిపోయి చీకట్లు అలుముకున్నాయి. రైతులు పండిస్తున్న వరి, వేరుశెనగ పంటలు నీటమునిగాయి. అరా కొరగా కాచిన మామిడి కాయలు గాలివానకు నేలరాలడంతో రైతులు లబోదిబోమంటున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

విజయపురం, మే 4 ప్రభాతవార్త:



విజయపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంఅండ హెచ్‌వో ప్రభావతి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలిచ్చారు. రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లాఎపిడెమియాలజీ అధికారిణి వాణి, డీఈఎంవో జయరామన్, వైద్యాధికారులు సోమశేఖర్, విష్ణుప్రియ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు, రేపు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవచ్చు - ఎన్నికల అధికారి

నగరి, మే 4 ప్రభాతవార్త:



సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది, అత్యవసర శాఖలో పని చేసే ఉద్యోగులు, అత్యవసర సర్వీసుల శాఖలు, వీడియోగ్రాఫర్లు, డ్రైవర్లు వారి ఓటు హక్కుని నేడు, రేపు వినియోగించుకోవచ్చునని ఎన్నికల అధికారి తెలిపారు. శనివారం ఎన్నికల అభ్యర్థులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 గంటలకుపైగా ఎన్నికల ప్రచారం నిర్వహించరాదన్నారు. ప్రచారానికి వెళ్లే సమయంలో పోలీసులకు తప్పని సరిగా సమాచారం అందించాలన్నారు. 170 నగరి నియోజకవర్గంలో ఫెసిలిటేషన్ కేంద్రం పుత్తూరు జడ్పీ ఉన్నత(బాలికలు) పాఠశాల, పుత్తూరులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు విధిగా ఏపిక్ ఐడీ(ఓటరు కార్డు) ఆధార్‌కార్డు గారి ప్రభుత్వంచే జారీ చేయబడ్డ ఇతర గుర్తింపు కార్డులు కాని, ఎన్నికల విధులకు కేటాయిస్తూ ఇచ్చిన ఉత్తర్వుల కాపీలను తీసుకెళ్లాల్సి ఉంటుందన్నారు. నగరి నియోజకవర్గంలో 1107లో బ్యాలెట్ ఓట్లు ఉన్నాయని వీటిలో 12 డీ కేటగిరిలో 64 ఓట్లు, 12 కేటగిరిలో 1043 ఓట్లు ఉన్నాయన్నారు.

## శివయ్య సన్నిధిలో అనంతరామ్

శ్రీకాళహస్తి,మే 4 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో అతిధుల తాకిడి పెరిగింది. మహిమాన్వితమైన రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకునేందుకు ముందుకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో బిసి వెల్ఫేర్ శాఖకు చెందిన ప్రత్యేక చీఫ్ కార్యదర్శి కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్ల దర్శనానికి హాజరయ్యారు. అనంతరాము కుటుంబసభ్యులతో రాగా వారికి దక్షిణ గోపురం వద్ద వేదపండితులతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల ఆలయాల్లో అంతరాలయం దర్శనం ఏర్పాటు చేసారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఆయనకు వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలను అందించారు.

## టిడిపి నుంచి వైసిపిలోకి వలసల జోరు

ఏర్పేడు, మే 4 ప్రభాతవార్త;



మండలంలోని మర్రిమంద గ్రామానికి చెందిన మోటుపల్లి చంద్రశేఖర్, చంద్రా వీరు గత 25 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి వీరాభిమానులుగా, నాయకులుగా ఉన్నారు. గడచిన ఐదేళ్ల పాలనలో జగనన్న పేదల కోసం ప్రవేశన పలు సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్న చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆకర్షించడంతో శనివారం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా మధుసూదన్‌రెడ్డి వారికి వైసిపి ఖండువాలు కప్పి వారిని పార్టీలోకి స్వాగతించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూనాటి రమణయ్య యాదవ్, పరమాల చంద్ర, మస్తాన్, ఈశ్వర్, గోపి, సుధీర్, నాగరాజరెడ్డి, జైముని, మణి, పాడేటి బాలకృష్ణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిని గెలిపించుకుందాం

ఏర్పేడు, మే4, ప్రభాతవార్త;

త్వరలో జరగనున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకుందామని ఆమందూరు సర్పంచి గుణయాదవ్ పేర్కొన్నారు. శనివారం గ్రామంలో తెలుగుదేశం మండల నాయకులతో కలసి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి అనేది ఇరవై ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. మళ్లీ వైసిపి పాలన వస్తే మనమంతా ఈరాష్ట్రాని వదలి వెళ్లే పరిస్థితి కంటికి కనిపిస్తోందన్నారు. ఆమందూరు ప్రజలు ఆత్మీయ సమావేశంలో జైతెలుగుదేశం అంటూ నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో ఊటి చంద్రశేఖర్ యాదవ్, రాచేటి సుబ్రమణ్యం, నిరంజన్‌బాబు, బాలాజీ యాదవ్, గోల్డ్‌మెన్ నాయుడు, మణీ యాదవ్, మెంతు గోపీనాథ్, నల్లపాళ్యం సుబ్రమణ్యం, కాయం అమర్నాథ్, నవీన్ యాదవ్, ఆనంద్, మునిచంద్ర, నాగరాజు, సాంబ, సాయి, గణేష్, వెంకటయ్య తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

## బోనుపల్లి గ్రామంలో సమస్యల తిష్ట

తొట్టంబేడు, మే 4 ప్రభాతవార్త



మండలంలోని బోనుపల్లి గ్రామంలో సమస్యల తిష్టగా మారిందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు, ఎస్‌సివి కిరణ్‌నాయుడులు తెలిపారు. శనివారం మండలంలోని బోనుపల్లి గ్రామంలో వారు పర్యటించి గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో అధ్వాన్నంగా రోడ్లు తయారైనాయని మురుగునీటి కాలువలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అభివృద్ధి పేరుతో గ్రామంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. దివంగతనేత మాజీ మంత్రి బొజ్జలగోపాలకృష్ణారెడ్డి హయాంలో బిటిరోడ్డు కారాకొల్లు మీదుగా ఏర్పాటు చేయడం జరిగిందని రైతులకు చెరకు పంట ప్యాక్టరీలకు సరఫరా చేసేందుకు వీలుగా సిసిరోడ్డు ఏర్పాటు చేశారన్నారు. అదేవిధంగా సుజలస్రవంతి నీటి సదుపాయం కల్పించిన ఘనత బొజ్జలగోపాలకృష్ణారెడ్డిదేనని గ్రామ ప్రజలు తెలిపారు. అధికారంలోకి వస్తే సమస్యలు అన్నింటిని పరిష్కరిస్తామని ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు యువత అధికార ప్రతినిధి చెన్నురాఘవులు, చంద్ర, మహేష్‌నాయుడు, మాజీ సర్పంచ్ రామానాయుడు, ప్రభాకర్‌నాయుడు, చిన్నముదిరాజ్, వెంకటకృష్ణమనాయుడు, రాజేంద్ర, గిరి, హరినాయుడు, మనోహర్, జనసేన మండల నాయకులు విజయభాస్కర్, బిజెపి, జనసేన టిడిపి ఉమ్మడి నాయకులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## నగరసంకీర్తనలో భక్తులకు ప్రసాద విదరణ

తిరుపతి,మే 4ప్రభాతవార్త:



ఆద్యాత్మిక తిరుపతి నగరం లో ప్రజలను మరింత భక్తి వైపు తీసుకెళ్ళేందుకు రాయలసీమ రంగస్థలి సంస్థ చేపట్టిన ప్రతిశనివారం ఉదయం నగరసంకీర్తనతో తిరుపతి మార్మోగుతోంది. శనివారం ఉదయంగోవింద నామ సంకీర్తనలతో గోవిందరాజస్వామి ఆలయం వద్దనుండి వందమంది కళాకారులు, రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, కెఎన్ రాజ, నరసింహారెడ్డి, ముద్దుకృష్ణమరెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, హనుమంతరావు, జేజిరెడ్డి, జయమ్మ, ధనమ్మ, శాంతిప్రియ, సుశీల.పద్మావతి తదితరులు భజనలు చేసుకుంటూ నగరంలో ఊరేగారు. అనంతరం భక్తులకు, కళాకారులకు ప్రసాద వితరణ చేశారు.

## టెన్త్‌లో అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థులకు ఆర్థిక సాయం

నారాయణవనం, మే 4 ప్రభాతవార్త :



మండల పరిధిలోని పాలమంగళం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదు వుతున్న విద్యార్థులు ఇటీవల జరిగిన పబ్లిక్ పరీక్షలో అత్యధిక మార్కులను సాధించిన వారికి రిటైర్డ్ హెడ్‌మాస్టర్ అగరం కుప్పస్వామిరెడ్డి ఆర్థిక సాయం అందించారు. శనివారం పాఠశాల ఆవరణలో స్వర్ణోత్సవాలు 1774-2024ను పురస్కరించుకొని పూర్వవిద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అత్యధికమార్కులను సాధించినఎన్‌కుసుమాంజలికి 14500, వి కిషోర్‌కి11500, కె నిమశ్రీ 10500 రూపాయాల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు బడే రవిచంద్రుడు 15వేలు, వెంకటాద్రి రెడ్డి 12వేలు, బి మోహన్‌కుమార్ 3వేల రూపాయాలను విరాళంగా అందించారు. ఈకార్యక్రమంలో టి నరసింహులు, మణ్యం నరసింహులు పాల్గొన్నారు.

## తిరుచ్చి వాహనంపై "దేవేరులతో శ్రీనివాసుడు"

చంద్రగిరి, మే 4 ప్రభాతవార్త:



శ్రీనివాస మంగాపురంలో వెలసిన కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం శ్రీనివాసుడు తన దేవేరులతో తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు స్వామివారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి, తోమాల అర్చనాధి నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు ఉత్సవమూర్తులకు విశేష అలంకరణ గావించి తిరుచ్చి వాహనంపై అధిష్టింపజేశారు. భక్తుల గోవింద నామస్మరణల నడుమ స్వామివారు తన దేవేరులతో ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, సూపరింటెండెంట్ తేనెపల్లి వెంకటస్వామి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, అర్చకులు కె.ఎస్.రాజు, ఆలయ సిబ్బంది చంగయ్య, డాక్టర్ ఉదయ్ తేజ, ఘనాపాటి తిరువెంగాడం, జలంధర్, తదితరులు పాల్గొన్నారు.

## అజ్ఞాతం వీడిన వల్లంశెట్టి సోదరులు

రేణిగుంట, మే 4 ప్రభాతవార్త:



స్థానిక ప్రముఖులు, మాజీ ఎంపీటీసీ, వల్లంశెట్టి ధర్మరాజులు, ఆయన సోదరుడు శీను(గోపాలకృష్ణ) టీడీపీ శ్రీకాళహస్తి అభ్యర్థి బొజ్జలసుధీర్‌రెడ్డి సమ క్షంలో శనివారం తిరిగి రాజకీయ ప్రవేశం చేశారు. గతకొన్ని సంవత్సరాలుగా క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చిన వారు శనివారం సుమారు 30 మందితో టీడీపీలో చేరారు. వీరిని బొజ్జల సుధీర్‌రెడ్డిపార్టీలోకి ఆహ్వా నించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మునిచంద్రారెడ్డి, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, టీడీపీ సీనియర్ నేతలు డి.పుష్పనాథం, మునీర్‌జీకే, నవాబ్, గజేంద్రరెడ్డి, టీడీపీ మాజీ ఎస్సీ సెల్ కన్వీనర్ నెల్లూరు సుబ్రహ్మణ్యం, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు రాజా రాయల్, తదితరులు పాల్గొన్నారు.

**బృందమ్మ సమక్షంలో టీడీపీలో చేరికలు**

శ్రీకాళహస్తి టీడీపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మసమక్షంలో కరకంబాడి పంచాయతీ చైతన్యపురం, ఉంద్రాళ్ళ కాలువ, సీఆర్ నగర్‌కు చెందిన పలువురు యువకులు వైసీపీని ఈడి నాగేశ్వరరావు, పాండు ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వీరికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అన్నా రామచంద్రయ్య సమక్షంలో బృందమ్మ టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో కిరణ్, అశోక్, శ్రీనివాసులతో పాటు 30 మంది చేరారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేతలు బుజ్జినాయుడు, మునెయ్య, టీడీపీ యువనేత ఎం.జి.రెడ్డి, పవన్‌రెడ్డి, ముత్తు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నుంచి వైసీపీలోకి వలసల జోరు

రేణిగుంట, మే 4 ప్రభాతవార్త:



శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సమక్షంలో రేణిగుంట మండలం కరకం బాడి హరిజనవాడకు చెందిన 20 తెలుగుదేశం పార్టీకి చెందిన కుటుంబాలు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీ తీర్థం పుచ్చుకున్న వారిలో పరందామయ్య, మోహన్, వెంకటరామయ్య, సురేష్, మధు, మురుగేష్, సుధాకర్, మనోజ్, భరత్, గౌతమ్, అంకమ్మ, సుబ్బరాజమ్మ, చాందిని, నాగ మునెమ్మ, ఆదిలక్ష్మి, రాజేశ్వరి, గిరిధర్, ఎస్.సుధ తదితరులు ఉన్నారు. వీరిని మధుసూదన్‌రెడ్డి వైసీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎన్.సుబ్రహ్మణ్యం, ఎన్.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

న

## అక్రమాలు, అరాచకాలు తప్ప అభివృద్ధి ఎక్కడ - గాలి భానుప్రకాష్

వడమాలపేట, మే 4 ప్రభాతవార్త:



వైసీపీ పాలనలో అక్రమాలు, అరాచకాలు, దోపిడీలు తప్ప ఎక్కడ అభివృద్ధి కని పించడం లేదని నగరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ విమర్శించారు. శనివారం వడమాలపేట మండలంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన రోజా అక్రమాలు, అరాచకాలు, దోపిడీలు లక్ష్యంగా చేసుకుని వేల కోట్లు దోచు కున్నారని, ముద్దుకృష్ణమనాయుడు చేసిన అభివృద్ధి తప్ప రోజా చేసింది శూన్యమన్నారు. కార్యక్రమంలో ధనంజయనాయుడు, వెంకటయ్య, హేమావతి, లక్ష్మిప్రసన్న, మణిరాజు, సత్య, బాబు సాహెబ్, రాధాకృష్ణ, ముని, మురళీరెడ్డి, ధనలక్ష్మి, భాస్కర్‌రెడ్డి, బత్తెయ్య, చలపతి, నాగరాజు, శివలాల్, వినోద్, కుమార్, ఉమాపతి, వెంకటేశ్వరరావు, శ్రావణ్, చాణిక్య, శేషాద్రి యాదవ్, గిరీష్‌వర్మ, లోకరాజు, మునిరత్నం, రఘు, వివేక్, లలిత, బాబు, దేవా, భాస్కర్‌నాయుడు, అబ్బరాజు, లోకరాజు తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉపాధికి...ఆలయాల పవిత్రతకు పెద్ద పీట

## పాత తరం క్రమశిక్షణ, జవాబుదారి తనంతో... నేటి సాంకేతిక విప్లవంతో అత్యుత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

(శ్రీకాళహస్తి -ప్రభాతవార్త)

## బొజ్జల ప్రత్యేక ఇంటర్వ్యూ






స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల

శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని సుమారు 35 సంవత్సరాల పాటు పరిపాలించి అభివృద్ధి పథంలో నడిపిన తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి గ్రామస్వారాజ్యంకు ప్రాధాన్యత ఇస్తామని, యువతకు పరిశ్రమల స్థాపన ద్వారా ఉపాధి అవకాశాలు, పవిత్రమైన ఆలయాల పవిత్రతను కాపాడుటకు పెద్ద పీట వేస్తామని,శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఆధ్యాత్మిక చింతన స్థలాల్లో సకల సదుపాయాలు, షాదిమహాల్స్ అభివృద్ధి ఇతోధిక ప్రాధాన్యత ఇస్తామని శనివారం తెలుగుదేశం అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ప్రభాతవార్తకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తరఫున రెండవ సారి పోటీ చేస్తున్న ఆయనను ప్రభాతవార్త ఆయన నివాసంలో కలసినపుడు ఆయన విజన్‌ను వివరించారు. పాత తరం క్రమశిక్షణ, జవాబుదారి తనంను కాపాడుతూ నేటి సాంకేతిక విప్లవంతో నియోజకవర్గాన్ని అత్యుత్తమ నియోజకవర్గంగా తీర్చి దిద్దుటకు తాను గెలిచిన తరువాత ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేస్తామన్నారు.శ్రీకాళహస్తి నియోజకవర్గం విద్యాపరంగాను, పరిశ్రమల పరంగాను, ఆధ్మాత్మిక చింతనలోనూ ముందంజలో ఉందన్నారు. వ్యవసాయక ప్రధానమైన ఈ నియోజకవర్గానికి చెందిన రైతులకు సాగునీటిని అందించుటకు సంబంధించిన ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వివరించారు.

**ప్ర.వా: పేదలకు ఎలాంటి సహాయ సహకారాలు అందిస్తారుః**

**సుధీర్‌రెడ్డి:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని నిరుపేదలకు తన నాన్న హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్ళు శిధిలావస్థకు చేరుకుంటున్నా పట్టించుకునే దిక్కులేదు.ఇక కొత్తగా మంజూరు చేసిన ఇళ్ళ నిర్మాణం అంతంత మాత్రంగానే ఉంది. నిరుపేదలందరికి 40 నుంచి 50వేల పక్కాగృహాలను అందిస్తాం.ఇంకా నిజంగా అర్హత ఉండి ఇప్పటి వరకు ఇళ్ళ స్థలం లేని వారికి అందిస్తాం



స్వర్ణముఖినదిలో మురుగునీటి దృశ్యం

**ప్ర.వా :**శ్రీకాళహస్తీశ్వరాలయాభివృద్ధికి సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

**సుధీర్‌రెడ్డి :** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించి అమలుకు చర్యలు తీసుకున్నాము.భూసేకరణకు రూ.100కోట్లు చెల్లించాము.మొదటి విడత పనుల నిర్వహణకు చర్యలు తీసుకున్నాము. కానీ తరువాత వచ్చిన పాలకులు అటకెక్కించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మాస్టర్ ప్లాన్‌ను అమలు చేస్తాం.గుడిమల్లాం, తొండమనాడులోని చారిత్రాత్మక ఆలయాలను కలుపుతూ టెంపుల్ టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటు చేస్తాం.ఆలయంలో నిత్యం స్థానికులకు ఉచితంగా ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేస్తాం

**ప్ర.వా : మూత పడ్డ స్కిట్ పరిస్థితి ఏమిటి?**

**సుధీర్‌రెడ్డి:** శ్రీకాళహస్తిలో 1999లో గోపాలకృష్ణారెడ్డి స్కిట్ కళాశాలను ఏర్పాటు చేసారు. కొన్నికారణాలతో ఆ కళాశాల మూతపడింది. అయితే స్కిట్ కళాశాలకు పూర్వ వైభవం తీసుకురావటానికి జెఎన్‌టియుకి అప్పగిస్తాం. నియోజకవర్గంలో తన తండ్రి ఆశయం 'మెడికల్ కళాశాల'ను సాధిస్తాం.రేణిగుంట,శ్రీకాళహస్తి టౌన్‌లలో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేసి స్థానిక పరిశ్రమలతో అనుసంధానం చేయాలన్నది లక్ష్యం.యువతకు ఉద్యోగాల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రణాళిక రూపొందించుకున్నాము.మండలానికి ఎంఎస్‌ఎం ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధికి కృషి చేస్తున్నాను.

**ప్ర.భా : వ్యవసాయ ప్రధానమైన నియోజకవర్గంలో రైతులకు ఎలాంటి ఆవకాశం కల్పిస్తారు?**

**సుధీర్‌రెడ్డి :** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రైతుల సంక్షేమానికి చెరువులను తవ్వించారు. జన్మభూమి కార్యక్రమాల్లో మరమ్మత్తులు చేసారు.తరువాత నిర్లక్ష్యం చేసారు. ఎస్ ఎస్ కెనాల్‌ను పూర్తి చేయించి లక్ష ఎకరాల భూమికి రెండవ పంటకు సాగునీరందిస్తాము.బాలాజి రిజర్వాయర్‌ను పూర్తి చేసేందుకు చర్యలు చేపడతాము. పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చే వరకు పంటలపై రుణం, స్టోరేజ్ గోడౌన్లు, ప్రతి మండలానికి డ్రైయర్లు అందిస్తామన్నారు.

**ప్ర.వా : మైనార్టి వర్గాలకు ఎలాంటి సదుపాయాలు కల్పిస్తారు?**

**సుధీర్‌రెడ్డి :** శ్రీకాళహస్తిలో మైనారిటి ముస్లింలు చిరువ్యాపారాలు చేసుకొని జీవిస్తున్నారు. వారిని ఆర్థికంగా ఆదుకొనుటకు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తాం. అంతేకాక సామాజిక కార్యక్రమాల్లో భాగంగా పట్టణంలోని రెండు షాదిమహాల్స్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందిస్తాం. వారి మనోభావాలను కాపాడుటకు చర్యలు తీసుకుంటాను.



టిడ్కో ఇండ్లు దృశ్యం

**ప్ర.వా :** మీ నాన్న అధికంగా సామాజికాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చే వారు.మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

**సుధీర్‌రెడ్డి:** నాన్న ఆశయాలకు పెద్ద పీట వేస్తాం. సమాజంలో వెనుకబడిన అన్ని వర్గాలకు సమ న్యాయం చేస్తాం.స్వర్ణముఖి దుస్థితి మీరందరూ చూస్తున్నారు కాదా దానిని బాగు చేసుకోవాలి. ఇక పట్టణంలోని మురుగునీటిని తరలించుటకు చెంబేడు కాలువను పూర్తి చేస్తాను.అవసరమైన యూనియన్లకు 20 సెంట్ల భూమిని కేటాయిస్తా. మెకానిక్ పనివారికి స్థలం కేటాయించటంతో పాటు ఆటోనగర్‌ను ఏర్పాటు చేస్తాం. నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల చర్యలు తీసుకుంటాను.

# నన్ను నన్నుగా గుర్తించండి

## మీట్ ద ప్రెస్‌లో దగ్గుమళ్లప్రసాద్‌రావు

(ప్రభాతవార్త -చిత్తూరు రూరల్ )



నన్ను నన్నుగా గుర్తించండి,గతంలో పనిచేసిన ఎంపిలతో నన్ను పోల్చకండి అని చిత్తూరు తెలుగుదేశంపార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు స్పష్టంచేశారు. శనివారం చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీట్ ద ప్రెస్‌లో ఆయన మాట్లాడుతూ చిత్తూరు ఎంపిగా తనను గెలిపిస్తే చిత్తూరు పార్లమెంట్ పరిధిలో సమస్యలన్నీ తనకు అవగతమయ్యాయని వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తాన న్నారు.ఒక బ్యూరోక్రాట్‌గా కేంద్రంలో వుండే అన్ని మంత్రిత్వశాఖలలో తనకున్న పరిచయాలతో అందరికంటే మెరుగైన ఫలితాలు సాధిస్తానన్నారు.ఒక విజన్ వున్న చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏదీ అసాధ్యం కాదన్నారు.తన సమర్థత మీద తనకున్న నమ్మకంతో కేంద్రంలో అభివృద్ధి పనులు పూర్తి చేయ గలనన్నారు.తాను ఎంపిగా ఎన్నికైన రెండేళ్ళ తరువాత కేంద్రంలోని ఏ శాఖలో అయినా తన వినతి పత్రాలు లేకుండా వుండవన్నారు.కొత్త పరిశ్రమలు రావడానికి కూడా శక్తి వంచనలేకుండా చేస్తానన్నారు. ముఖ్యంగా యువత ఒకరి మీద ఆధార పడకుండా ఎంఎస్‌ఎంఇల స్థాపన కోసం కేంద్ర పథకాలను వినియోగించుకునేందుకు కృషిచేస్తానన్నారు. చంద్రబాబు తన హెరిటేజ్ సంస్థకోసం సహకార డెయిరీని నిర్వీర్యం చేశారన్న ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ ఒకప్పుడు పాడిపరిశ్రమ మీద చంద్రబాబు మాట్లాడితే ఉమ్మడి జిల్లా అంతటా కనీసం 10 వేల లీటర్ల పాల ఉత్పత్తి లేదని ఎద్దేవా చేశారని,నేడు జిల్లాలో 10 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతోందన్నారు. హెరిటేజ్‌తో పాటు అనేక ప్రైవేట్ సంస్థలు పోటీ పడుతున్నాయన్నారు.సహకార శాఖ మీద అంత ప్రేమ వుంటే ఈ ప్రభుత్వమే నడపొచ్చు కదా,అమూల్ సంస్థకు 99 ఏళ్ళకు సహకార ఆస్తులను లీజుకు ఇవ్వడం దేనికి అని ప్రశ్నించారు. చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పేదలకు ఆరోగ్యశ్రీ అందేలా,అవసరమైతే పేదలకు పూర్తి ఉచిత వైద్యం అందేలా కృషిచేస్తానన్నారు. నగరి ప్రాంతంలో వున్న పవర్‌లూమ్ పరిశ్రమ ఉన్నతికోసం టెక్స్‌టైల్‌జోన్ ఏర్పాటుకు కృషిచేయడంతో పాటు పవర్‌లూమ్ పరిశ్రమ వల్ల ఏర్పడే రంగునీటి కాలుష్య నివారణకు కూడా చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ ఆధారిత వాణిజ్య పంటల ధరలు స్థిరంగావుండవని, వాటి ధరలలో ప్రతిఏటా వ్యత్యాసాలుంటాయని వారికి గిట్టుబాటు ధర రావడానికి ముఖ్యంగా చిత్తూరు ప్రాంతంలో విరివిగా పండుతున్న మామిడిరైతులకు ఉపయోగపడేలా మ్యాంగోబోర్డ్ ఏర్పాటు చేయడానికి కృషిచేస్తానన్నారు. తాను కేవలం చేయాలనే ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చానని,ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా ఒక సేవకుడిలా ఆలోచిస్తానన్నారు.తనను స్థానికేతరుడు అని ప్రత్యర్థులు చేస్తున్న ప్రచారాన్ని ఆయన తిప్పికొడుతూ ఒక ఎంపిగా ఎవరైనా దేశంలో ఎక్కడయినా పోటీ చేయవచ్చని, వైకాపాలో ఈ ఎన్నికలలో ఎంతమంది స్థానికేతరులు పోటీచేస్తున్నారో ఒకసారి జాబితా చూడాలన్నారు.

## నగరిని మరింత అభివృద్ధి చేస్తా : రోజా



నగరి రూరల్, మే 4 ప్రభాతవార్త: నగరి నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే తిరిగి తమ పార్టీ అధికారంలోకి రావాలని మంత్రి రోజా పిలుపునిచ్చారు. నగరి రూరల్ మండలం దేశూరు అగరం, నంబాకం, చిన్నలూరులలో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మంత్రి పాల్గొన్నారు.ఆమెమాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరు మరోసారి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా, నగరిలో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. నగరి రూరల్ మండలం దేశూరు అగరం, నంబాకం, చిన్నలూరులలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

## వేదాలలో సైన్స్ నిరూపణకు మూలస్థానం వేద విశ్వవిద్యాలయం కావాలి

**ఆచార్య జిఎస్ఆర్ కృష్ణమూర్తి**




సమావేశంలో మాట్లాడుతున్న ఆచార్య జిఎస్ఆర్ కృష్ణమూరి

తిరుపతి క్రీడ, మే 4 ప్రభాతవార్త వేద విశ్వవిద్యాలయంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న విశ్వవైదిక విజ్ఞాన సమ్మేళనం యొక్క సమాపన సమావేశం కులపతులు ఆచార్య రాణి సదాశివమూర్తి ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా కులపతులు నాలుగు రోజుల సమావేశంలో నివేదిక ఇస్తూ విశ్వ విద్యాలయం ఆవిర్భవించినప్పటి నుంచి నేటి వరకు లోక ప్రసిద్ధమైన ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నదనియూ, గత నాలుగు రోజులుగా విశ్వవైదిక విజ్ఞాన సమ్మేళనంలో మొత్తం 24 సెషన్స్ ఇన్విటెడ్ స్పీకర్స్, 16 సెషన్స్ నందు ఇంటర్నల్ స్పీకర్స్‌గా విశ్వవిద్యాలయ అధ్యాపకులు వివిధ వైజ్ఞానిక అంశముల మీద పత్ర సమర్పణలు చేశారని ఈ సమ్మేళనంలో మొత్తం 90 మంది స్కాలర్స్ 90 పత్రాలను సమర్పించారని ఇంతటి విజ్ఞానాన్ని అందజేసిన అందరికీ కులపతులు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన తిరుపతి నేషనల్ సంస్కృత యూనివర్శిటీ వైస్ చాన్సలర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ వైదిక విజ్ఞానంలో ఉత్తర దక్షిణ ధృవంలాగా ఉన్న వైదిక ఆధునిక వైజ్ఞానికులు అందరూ కలిసి పనిచేయాల్సిన సమయం అసన్నమైందని వేదం సంస్కృతం నేర్చుకుని వైజ్ఞానికులుగా తయారవ్వాలని సూచించారు. వైద్య విజ్ఞాన్ వైభవాన్ని నలుదిశలా ప్రసరింప చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంయోజకులు ఆచార్య తారక రామ కుమార్ శర్మ, డా. డిపి యాజులు, రిజిస్ట్రార్ ఆచార్య రాధా గోవింద్ త్రిపాఠి, అంజిరెడ్డి, పిఆర్‌ఓ డా. బ్రహ్మాచార్యులు ఇతర సంకాయ ప్రముఖులు , విభాగ అధ్యక్షులు, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## గణనాధుని సేవలో తెలంగాణా దేవాదాయశాఖ కమీషనర్



కాణిపాకం, మే 4 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రదేవాదాయ ధర్మాదాయశాఖ కమీషనర్ హనుమంతరావు శని వారం కుటుంబ సమేతంగా కాణిపాకంశ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయదర్శనార్థంవచ్చిన ఆయనకుఆలయ ఏఈఓ ఏఈఓ విద్యా సాగర్‌రెడ్డి, అర్చకులు ఆలయమర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు.

## చిత్తూరుకు వేడిమి నుండి ఉపశమనం

**గాలి వాన బీభత్సం- రోడ్లపై కూలిన చెట్లు**




పడిన చెట్లను తొలగించే చర్యలు చేపట్టిన కమీషనర్

చిత్తూరు, మే 4 ప్రభాతవార్త: గత కొన్ని రోజులుగా తీవ్రమైన ఎండలతో అట్టడుగుతున్న జిల్లా కేంద్రం చిత్తూరుకు శనివారం ఉపశమనం లభించింది. శనివారం సాయంత్రం ఒక గంట పాటు జిల్లా కేంద్రం చిత్తూరులో ఉరుములు, మెరుపులు, గాలితో కూడిన వర్షం కురవడంతో పలు చోట్ల చెట్లు నేలమట్టమై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చిత్తూరు పాత బస్టాండ్ ఆవరణలోని జనతా బజార్ వద్ద వున్న ఓ చెట్టు రోడ్డుపై కూలడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అలాగే చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలోని చెట్టు నుండి రెండు కొమ్మలు గాలి వాన ప్రభావంతో రోడ్డుపై పడటంతో ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడింది. అలాగే కొంగారెడ్డిపల్లిలో ఒక చెట్టు కొమ్మ కారుపై పడటంతో కారు తీవ్రంగా దెబ్బతింది. చిత్తూరు నగర పరిధిలో గాలి వానతో పలు చెట్లు, కొమ్మలు రోడ్లపై కూలడంతో ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ స్పందించి ట్రాఫిక్ క్లియర్ చేయడానికి పూనుకొన్నారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందితో చెట్లు కూలిన స్థలాలకు కమీషనర్ వెళ్ళి రోడ్లకు అడ్డంగా పడిన చెట్లను తొలగించడానికి చర్యలు తీసుకొన్నారు. ఒక గంట సమయంలో చిత్తూరు నగరంలో గాలి వాన బీభత్సంతో రోడ్లకు అడ్డుగా పడిన చెట్లు, చెట్ల కొమ్మలను తొలగించడంతో ట్రాఫిక్ క్లియర్ అయ్యింది.

## ఎట్టెట్టా ఏ పార్టీ మీటింగ్ చూసినా ఒకటే జనం జనం...!

**-వేసవిలో కూలీకి రాజకీయ ఉపాధి**

చౌడేపల్లి, మే 4 ప్రభాతవార్త

" ఏరా ఈరిగా మొన్న ఆపార్టీ మీటింగ్‌కు పోయావ్...నిన్న ఇంకో పార్టీకి పోతావుండావ్ ఏమ్ రా ఇదీ నీకు సరిపోతావుందా...అదేమ్ రా కోటిగా ఎండా కాలమ్‌లో సేద్యం పనులు మేస్త్రీపనులు చేద్దామంటే ఎక్కువ కష్టపడా లాయే...అదే పార్టీ మీటింగ్‌లు ప్రచారాలకు పోతే టైమ్‌కి తిండి పెట్టి చేతినిండా దుడ్లు ఇస్తారు ఏ పార్టీ ఐతే నాకేమ్‌రా...అంటూ ఏ నోట విన్నా ఇదే మాట వినిపిస్తోంది. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ వివిధ రాజకీయపార్టీల నేతల మందిని చూపించుకొనేందుకు, ప్రచారాలకు పల్లెబాటా పట్టి మరీ ఆకర్షిస్తున్నారు. దీంతో కరువు కూలీలకు రాజకీయ ఉపాధి దొరికింది. ఉదయం నుంచి మధ్యాహ్నం తర్వాత రాత్రి వరకు వారి వెంట తిప్పుకొని తృణమో ప్రణమో ముట్ట చెబుతున్నారు. ప్రధాన రాజకీయ పార్టీల నాయకులే కాకుండా చిన్నా చితకా పార్టీలు, ఇండిపెండెంట్‌లు సైతం తమ వెంట జనం ఉన్నారని చూపించుకొనేందుకు పనుల్లేని కూలీలను, సెలవులకని ఇళ్ళకు వచ్చిన యువతీ, యువకులను, నిరుద్యోగులకు గాలం వేసి పగలు, రాత్రి అంటూ తిప్పుకొని నగదు, భోజన వసతి కల్పిస్తున్నారు. పట్టణాల్లో అయితే రాజకీయ నాయకులు యువతను ఆకట్టుకొనేందుకు పడే అగచాట్లు అన్నీ ఇన్నీ కావు. మందిని ఎక్కువేసుకొని సభలు, సమావేశాలు, ప్రచారాలు నిర్వహిస్తే ప్రజల మద్దత్తు తమకే ఉందన్న భ్రమలో రాజకీయ పార్టీల నాయకులున్నారు. అంతే కాకుండా ఎక్కడైనా సభలు జరిగితే జనం ఎంత మంది వచ్చారని ఇతర పార్టీల నేతలు ఆరాతీయడంలో తలమునకలై వున్నారు. అదేంటో కానీ ఏపార్టీ మీటింగ్ అయినా వేలల్లో జనం కనిపిస్తున్నారు. ఒకప్పుడు నాయకులు ప్రజలను మోసం చేసేవారనీ, ప్రస్తుతం జనం చేతిలో నాయకులు మోసపోతున్నారని పరిశీలకులంటున్నారు. ఏదేమైనా వేసవిలో కూలీలు, యువతకు చక్కటి ఉపాధి దొరికిందని అందరూ అనుకొంటున్నారు.

## శనీశ్వరునికి విశేషాభిషాకాలు... శివనామస్మరణతో పునీతం



శ్రీకాళహస్తి,మే 4 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక శనివారం సందర్భంగా శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. శని త్రయోదశి సందర్భంగా శనీశ్వరునికి విశేష పూజలు,అభిషేకాలు జరిపించారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:**

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయుటింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఎఇఓ ధనపాల్,టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్‌లు ఇఓ ఆదేశాలతో పరుగులు తీసారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. ఏ లాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమే జనం. ఈ నేపధ్యంలో తమిళనాడు, కర్నాటకల సరిహద్దుల్లో ఉన్న 'దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం భక్త జనంతో కిటకిట లాడింది'. కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**శనీశ్వరునికి షోడషాభిషేకాలు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగాషోడషాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఈ నేపధ్యంలో శనీశ్వరునికి షోడషాభిషేకాలు అందించారు. ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది.

## ఒక కుటుంబం .. మూడు పోలింగ్ కేంద్రాలు

చంద్రగిరి, మే 4 ప్రభాతవార్త: ఒక కుటుంబంలో 5 మంది ఓటర్లు వుంటే వారిలో ముగ్గురికి ఒక పోలింగ్ కేంద్రంలో, మరో ఇద్దరికి రెండు వేర్వేరు పోలింగ్ కేంద్రాలలో ఓటు నమోదు కావడం పట్ల ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు పొందడం ఒక ఎత్తైతే ఏడాది కాలానికి పైగా కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలు నిరంతర పర్యవేక్షణలు గావిస్తున్నప్పటికీ ఓటర్లకు పోలింగ్ కేంద్రాల కేటాయింపు లోపభూయిష్టంగా తయారు కావడం విమర్శలకు దారితీస్తున్నది. ఐదేళ్ళకు ఒకమారు వందల కోట్ల వ్యయంతో నిర్వహించే ఎన్నికలకు అనేక పర్యాయాలు తనిఖీలు నిర్వహించినప్పటికీ అనేక కుటుంబాలకు చెందిన ఓటర్లను కుప్పలు తెప్పలుగా వేర్వేరు పోలింగ్ కేంద్రాలకు మార్చడాన్ని ఎన్నికల సంఘాలు ఎందుకు పట్టించుకోలేదని నిలదీస్తున్నారు. ఒక పోలింగ్ కేంద్రం నుండి మరో పోలింగ్ కేంద్రానికి ఓటర్లను మార్చే క్రమంలో కుటుంబంలోని అందరి ఓట్లను ఒకే కేంద్రంలోకి మార్చడంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు తేటతెల్లమవుతోంది. ఎన్నికల ప్రక్రియకు అవసరమైన చర్యలు చేపట్టిన కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలు ఈ అంశంపై దృష్టి సారించకపోవడమేంటని ప్రశ్నిస్తున్నారు. అసలే వేసవి కాలం, మండుటెండలో బిఎల్‌ఓలు డోర్ టు డోర్ తిరిగి స్లిప్‌లు అందజేయడంలో తీవ్రంగా శ్రమిస్తున్నారు. అదేవిధంగా తమ ఇంటికి వచ్చిన బిఎల్‌ఓ మీ ఓటు ఇక్కడ లేదు పలానా బిఎల్‌ఓను అడిగిచూడండి అంటూ బదులిస్తున్నట్లు వాపోతున్నారు. దీంతో సదరు ఓటరు తమ ఓటుహక్కు వినియోగించుకోవడం పట్ల ఆందోళనకు గురవుతున్నారు. నియోజకవర్గంలోని ప్రతి బిఎల్‌ఓ తమకు కేటాయించిన ఓటర్ల స్లిప్‌లతో పాటు తమ ప్రాంతంలో లేని ఓటర్ల చిరునామాను సైతం పరిశీలించి అందించడమా, లేక సదరు బిఎల్‌ఓను సమన్వయం చేసుకోవడమా సరిచూసుకుని ఓటరుకు స్లిప్‌లు సకాలంలో అందే విధంగా చూడాల్సి వున్నది.

## పోలింగ్ పక్కా నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**- జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు**



చిత్తూరు, మే 4 ప్రభాతవార్త: ఈ నెల 13వ తేదీ జరుగనున్న పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి ఎలాంటి పొరబాట్లకు ఆస్కారం లేకుండా పక్కాగా నిర్వహించి విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్, చిత్తూరు నియోజకవర్గ ఆర్ఓ పి.శ్రీనివాసులు అన్నారు. పివికెఎన్ డిగ్రీ కళాశాలలో శనివారం ఆర్ఓ పి.శ్రీనివాసులు పిఓలు, ఎపిఓలు, సెక్టోరియల్, రూట్ ఆఫీసర్లకు 2వరోజు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంను ప్రారంభిం చారు. ఈ సమావేశంలో జెసి మాట్లాడుతూ ఎన్నికల్లో ఎన్నిసార్లు విధులు నిర్వర్తించినా కొత్తగానే వుంటుందన్నారు. ఎన్నికల పోలింగ్ నిర్వహణలో పిఓలు, ఎపిఓల పాత్ర కీలకమైందన్నారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా వివిధ ఫార్మస్ ఫిల్ చేయడం, ఇవిఎంలకు సంబంధించి బియు, సియు, వివి ప్యాట్ల కనెక్షన్లు ఇవ్వడంపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణ సమయంలో ట్రైనర్స్ చెప్పేది జాగ్రత్తగా వినాలని ఎదైనా డౌట్ వుంటే అప్పుడే అడిగి తెలుసుకోవాన్నారు. 12వ తేదీ ఉదయం 7 గంటలకల్లా పిఓలు, ఎపిఓలు, ఓపిఓలు, సెక్టోరియల్, రూట్ ఆఫీసర్లు, పోలీసు, మైక్రో పరిశీలకులు, వీడియో గ్రాఫర్లు అందరు నియోజకవర్గ కేంద్రంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు రిటర్నింగ్ అధికారి వద్ద హాజరు కావాలన్నారు. సెక్టోరియల్, రూట్ ఆఫీసర్లు, పిఓలు, ఎపిఓలు, ఓపిఓలు, మైక్రో పరిశీలకులు, వీడియో గ్రాఫర్లు, పోలీసులందరు కలిసి వారికి సంబంధించిన ఎలక్షన్ మెటీరియల్ తీసుకొని, మధ్యాహ్నం భోజనం చేసుకొని బస్సుల్లో బయలుదేరి వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. 12వ తేదీ రాత్రి, 13వ తేదీన పోలింగ్ కేంద్రాల వద్దకే పోలింగ్ సిబ్బందికి అవసరమైన సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. 13వ తేదీ ఉదయం 4 గంటలకల్లా సిద్ధమై 5.30 గంటలకు రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ 50 ఓట్లు వేయించాలన్నారు. ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించాలన్నారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతం, ఇతర వివరాలను పిడిఎం యాప్ ద్వారా సమాచారంను సెక్టోరియల్ అధికారులకు పంపించాలన్నారు. సాయంత్రం 6 గంటలకు పోలింగ్ పూర్తయిన అనంతరం అన్ని నివేదికలను సిద్దం చేసుకొని రిసెప్షన్ కేంద్రాల్లో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ, మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ, శ్రీనివాసులురెడ్డి, రూట్ ఆఫీసర్లు, పిఓలు, ఎపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాలెట్ యూనిట్ ర్యాండమైజేషన్ పూర్తి

**- జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్**



చిత్తూరు, మే 4 ప్రభాతవార్త: కలెక్టరేట్‌లో శనివారం చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించిన బ్యాలెట్ యూనిట్‌ల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి అయ్యింది. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సగిలి షన్మోహన్ ఎన్నికల పరిశీలకులు కైలాష్ వాంఖడే, షాదిక్ ఆలంలతో కలిసి రాజకీయ ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి బ్యాలెట్ యూనిట్‌ల ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా 2,318 బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల సమక్షంలో ఇఎంఎస్2.0 సాఫ్ట్‌వేర్‌లో ఆన్‌లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి బ్యాలెట్ యూనిట్‌ల ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.పుల్లయ్య, రాజకీయ పార్టీల ప్రతినిధులు అట్లూరి శ్రీనివాసులు(బిజెపి), వెంకిటీల సురేంద్రకుమార్(తెలుగుదేశం), ఉదయ్‌కుమార్(వైకాపా), స్వతంత్ర్య అభ్యర్థులు గంగయ్య, భూపతి, సుదర్శన్, మునికృష్ణ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.